# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 02, జులై 2025 16 పేజీలు




## జూలై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

16వ పేజీలో...

## ఎదురుకాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు మృతి





2వ పేజీలో...

చర్ల, ప్రభాతవార్త :

ఒడిస్సా రాష్ట్రం కంథమల్ జిల్లా బలిగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని సుకలడ గ్రామం సమీపంలో డీవీఎఫ్ బలగాలు యాంటీ నక్సల్స్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ సమయంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.




# ఫిట్‌లెస్

**అధికారుల విస్తృత తనిఖీలు ఫిట్నెస్ ● పరీక్షలు చేయించకపోతే చర్యలు**

**నిబంధనలు పాటించకపోతే బస్సుల సీజ్**

**కేసులు నమోదు చేస్తున్న అధికారులు**

**ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల భారం ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : వేసవి సెలవులు అనంతరం విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఒకవైపు అడ్మిషన్స్ ప్రక్రియ మరోవైపు తరగతుల నిర్వహణ మొదలైంది. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తరగతుల నిర్వహణ వేగవంతం చేసింది. వేసవి సెలవుల్లో విస్తృత ప్రచారం చేపట్టి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. తల్లిదండ్రుల కోరిక మేరకు విద్యార్థుల సౌకర్యం నిమిత్తం ప్రైవేటు యాజమాన్యాలు బస్సులను ఏర్పాటు చేశారు. గ్రామాల నుండి విద్యార్థులను పట్టణాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు రప్పించేందుకు బస్సులను ఏర్పాటు చేసి సమయానికి తీసుకు వస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ విధానము ప్రైవేట్ యాజమాన్యాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కూడా గ్రామాలకు బస్సులను పంపి విద్యార్థులను కళాశాలకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల ఫిట్ నెస్ పై రవాణా శాఖ నిఘా పెట్టింది. ఫిట్ లెస్ బస్సుల విషయంలో రవాణా శాఖ అత్యంత జాగ్రత్త వహిస్తుంది.



16వ పేజీలో...

## ఆపరేషన్ ముస్కాన్ II పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

- బాల కార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు


అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక

శుభాకాంక్షలు

ANNIVERSARY CELEBRATIONS వార్త 29 Years ANNIVERSARY 1996 - 2025

భద్రాచలం వైన్స్ డీలర్స్ అసోసియేషన్

## ఫిట్‌లెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫిట్నెస్ పరీక్షలు యాజమాన్యాలు కొందరు బస్సులకు నిర్వహించగా మరికొందరు ఫిట్నెస్ పరీక్షలు చేయించకుండానే బస్సులను నడుపుతున్నారు. విద్యార్థులను ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు, కళాశాలలకు తీసుకొస్తున్నారు. జిల్లాలో రవాణా శాఖ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి బస్సులను తనిఖీ చేస్తున్నారు. ఫిట్నెస్ ఉందా అనే విషయమై తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. ఫిట్నెస్ లేకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. దీంతో రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. జిల్లాలో ఆయా పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. నిత్యం ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు బస్సుల్లో వచ్చి వెళ్తుంటారు. ఫిట్నెస్ లేకపోతే సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రవాణా శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు.

ఫిట్నెస్ లేకపోతే సహించేది లేదని అధికారులు అంటున్నారు. డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, వాహనాలకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలు ఉండాలని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స ఇట్లు అందుబాటులో ఉంచాలని బస్సుల రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వేసవి సెలవుల్లోనే బస్సులకు ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు అధికారులు సూచించారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తుండంతో తనిఖీలలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు బస్సులను సీజ్ చేస్తున్నారు. కొందరు ఫిట్నెస్ రెన్యువల్ చేయించకోకుండా రహదారులపై నడవడం నిబంధనలకు విరుద్ధం అంటున్నారు. బస్సుల విషయంలో అజాగ్రత్తగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంటుంది. ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించి సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల బస్సుపై సంస్థ పేరు చిరునామా, ఫోన్ నెంబర్ ఉండాలి. బస్సులకు తప్పనిసరిగా ఎల్లో కలర్ వేయించడంతోపాటు నాలుగు వైపులా పాఠశాలల పేరు రాయాలి. డ్రైవర్ వయసు 60 సంవత్సరాలకు మించి ఉండకూడదు. నాలుగు సంవత్సరాల సీనియార్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. బస్సుల్లో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించవద్దు. వాహనాల్లో కిటికీలు సీట్లు, సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. డ్రైవర్ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యుల ధ్రువీకరణ పత్రము అందజేయాలి. ప్రతి బస్సులో ఫిర్యాదుల పుస్తకము మెడికల్ కిట్ ఉండాలి. అటెండర్ ఉండాలి. యూనిఫాం ధరించాలి. పిల్లలు చేతులు తల బయటకు పెట్టకుండా కిటికీలకు జాలి ఏర్పాటు చేయాలి. అత్యవసర ద్వారము అగ్నిమాపక పరికరాలు ఉండాలి. ఫైర్ సమయంలో అలారం వచ్చేలా ఏర్పాటు చేయాలి. విద్యార్థులు సునాయాసంగా ఎక్కి దిగేందుకు మెట్లు ఉండాలి. రవాణా శాఖ పేర్కొన్న నిబంధనలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాటించకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారు. ఇది ఇలా ఉండగా ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా ప్రతి సంవత్సరం కొనసాగుతుంది. ఒకవైపు ఫీజుల మోత మరోవైపు పుస్తకాల భారము తోడవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుంది. తాము ఇచ్చే పుస్తకాలను మాత్రమే కొనాలని యాజమాన్యాలు జారీ చేస్తుండడంతో తల్లిదండ్రులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. నోట పుస్తకాలు తక్కువ ధరకు కొనుగోలు చేసుకోవచ్చు. కానీ పాఠశాలల్లో అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేసుకోవాలంటే మోయలేని భారమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పాఠ్యపుస్తకాలకు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థు ల పాఠ్యపుస్తకాలను పరిశీలిస్తే తేడా కనిపిస్తుంది. ఒకటి, రెండవ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మూడు పార్ట్ పుస్తకాలు మాత్రమే ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఆరు పాఠ్య పుస్తకాలు ఉంటాయి. ఈ క్రమంలో భారం పెరుగుతుంది. బ్యాగులు, టై, బూట్లు, యూనిఫామ్ అన్ని పాఠశాలల్లో కొనుగోలు చేసుకోమని యాజమాన్యాలు పేర్కొనడంతో తప్పని పరిస్థితుల్లో వేలాది రూపాయలు చెల్లించి తీసుకోక తప్పడం లేదు. పుస్తకాల ధరలను రెట్టింపు చేసి అమ్ముతున్నారు. పుస్తకాలు తీసుకున్నప్పుడు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. నగదు తీసుకుంటున్నారు. గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వ్యాపారం చేస్తున్నారు. ఒకవైపు ఫీజులు మరొకవైపు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్స్, బూట్లు ఇతరత్ర మెటీరియల్ కొనుగోలు చేసుకునేసరికి తల్లిదండ్రులకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. పుస్తకాలు, యూనిఫాం పాఠశాలల్లో అమ్మడం విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకం. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఈ విషయం లో తల్లిదండ్రులు ఎవరు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. దీంతో ప్రైవేట్ యాజమాన్యాలు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. తనిఖీలు చేస్తే వాస్తవాలు బయటపడతాయి. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అందుకే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేస్తే అధిక ఫీజులు వసూలు ను అరికట్టవచ్చు. తద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.



## ఎదురుకాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**



కాల్పుల అనంతరం సంఘటన ప్రదేశాన్ని పరిశీలించగా రెండు మావోయిస్టు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు కేకేబీఎస్ డివిజన్‌కు చెందిన మకుం (ఏసీఎం), రాహుల్ ఏసీ, చందన్ (పీఎం)లుగా గుర్తించారు. అదేవిధంగా సంఘటన స్థలం నుంచి ఒక 303 రైఫిల్, 1 పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలి

**-తక్షణమే రూ.20వేల కోట్లు కేటాయించాలి**

**-ఆకునూరి మురళి, ప్రొ.కోదండరాం, అద్దంకి దయాకర్,డా.మహమ్మద్ రియాజ్‌లు కృషి చేయండి**

**-ముఖ్యమంత్రికి విన్నవించండి**

**-సీపీఐ(మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్**

**చర్ల, ప్రభాతవార్త :** ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు కనీస చర్యలు తీసుకోవడం లేదని, ఎన్నికల సమయంలో చాలా హామీలు ప్రకటిస్తూ పాలనలోకి రాగానే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విద్య అంగట్లో సరకు అయిందని, తక్షణమే రూ.20వేల కోట్లు నిధులు ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి విడుదల చేయాలని సీపీఐ(మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆరోపించారు. జనాభా పెరుగుదలకు తగినట్లుగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను పెంచకపోవడం వలన విద్య ప్రైవేట్ రంగం ద్వారా కొనుక్కోవలసిన పరిస్థితి దాపురించిందని, ప్రభుత్వ విద్యను పాలకులు ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని,విద్యా వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి రాజకీయ పార్టీలు పోటీపడుతున్నాయని, రాజకీయ నాయకులు సొంతంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తూ పెద్దఎత్తున వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు.



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోరని, విద్యా వ్యాపారం చేస్తున్నవారికి ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం ఉండకూడదని, పాఠశాలల్లో, కళాశాలల్లో కనీస సౌకర్యాలు, వసతులు కల్పించకపోవడం, అవసరం ఉన్నంత బోధనా సిబ్బంది లేకపోవడం వలన విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ వసతి గృహాలన్ని అరకొరవసతులతో ఉన్నవని మండిపడ్డారు. ప్రభుత్వ వసతి గృహాలలో మొత్తం విద్యార్థులలో 5 విద్యార్థులకు కూడా వసతి సౌకర్యంలేదని,ప్రైవేట్ విద్యా సంస్థలు వ్యాపారం చేసుకోవడానికి ఫీజ్ రియంబర్స్మెంట్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యాసంస్థలను కనుమరుగు చేస్తున్నారని, ఫీజ్ రియంబర్స్మెంట్ సదుపాయం కాకుండా విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ విద్యాసంస్థలకు తక్షణమే ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి శాస్త్రీయ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కొత్త కోర్సులతో పాఠ్యాంశాలు రూపొందించాలని, భారతదేశ సామాజిక అవగాహన, ప్రాపంచికదృక్పథం కల్పించే పాఠ్యాంశాలు ఉండేలా చూడాలని,ప్రభుత్వ విద్య 80గా, ప్రభుత్వ నియంత్రణతో కూడిన ప్రైవేట్ విద్య 20 మించకుండా ఉండాలని, ప్రస్తుతం ప్రభుత్వ విద్యావకాశాలు పొందుతున్న వారు 31 కాగా ప్రైవేట్ విద్యావకాశాలు పొందుతున్నవారు 69 ఉన్నారని పేర్కొన్నారు. వృత్తివిద్యా కోర్సులన్నీ ప్రభుత్వ విద్యాసంస్థలలోనే ఉండాలని,ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేటప్పుడు కనీసం 25 అదనంగా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఇప్పటికీ ఆదివాసి, గిరిజనులలో 22 మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, ఇది పాఠశాల విద్య, ఉన్నత విద్యలో 5 మించలేదని, దళితులలో ఇప్పటికీ అక్షరాస్యత సుమారు 41గా ఉన్నది. ఇది పాఠశాల విద్యలో 8 మించలేదని, ఒకటి రెండు రాష్ట్రాలలో తప్ప అన్ని రాష్ట్రాలలో దాదావు ఇదే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్ లో విద్యారంగానికి చాలా తక్కువ బడ్జెట్ కేటాయిస్తుందని, అత్యంత ప్రాధాన్యతా రంగాలైన విద్య, వైద్య, సంక్షేమ, వ్యవసాయ రంగాలకు ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యార్థులు సకాలంలో పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడానికి రవాణా వసతి ఏర్పాటు చేయాలని, సైకిళ్ళు, ఆటోలు, మినీ బస్సులు సమకూర్చాలని,మాతృభాషా బోధనతో పాటు ఇంగ్లీష్ బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ మనువాదుల ఎన్ఈపీ ప్రతిపాదనలను ఎండగట్టాలని, రద్దు చేసుకునే వరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపక, అధ్యాపకేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, నూతనంగా ప్రారంభించిన మోడల్, కస్తూర్బాగాంధీ, సోషల్ వెల్ఫేర్ మరియు అన్ని రకాల గురుకులాలలో నియామకమైన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేసి విద్యార్థులకు పూర్తిస్థాయిలో బాధ్యతగా వృత్తి ధర్మాన్ని నిర్వహించేలా చేయాలని,విద్యార్థులలో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను, బాధ్యతను నేర్చుకోవడానికి ఉపయోగపడే కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థిసంఘ ఎన్నికలు తప్పక నిర్వహించాలని, ప్రతి విద్యార్థి, విద్యార్థిని తన సామర్థ్యాన్ని బట్టి ఎదగడానికి ప్రభుత్వమే పూర్తిబాధ్యత చేపట్టాలని డిమాండ్ చేశారు. మానవ విలువలను, శాస్త్రీయ విద్యను, ఉద్యోగ, ఉపాధికి ఉపయోగపడే విద్యను నేర్పాల్సిన ప్రభుత్వాలు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, మానవ విలువలు, ప్రజాస్వామ్య పద్ధతులు మరియు కనీసం రాజ్యాంగ అధ్యయనం, సమాజ సోయి ఉండేలా విద్యార్థులను తర్ఫీదు చేసినప్పుడే "నేటి బాల, బాలికలు రేపటి బావిభారత పౌరులవుతారు" అనే లక్ష్యం సార్థకం అవుతుందని అభిప్రాయపడ్డారు.ఆకునూరి మురళి, ప్రొ. కోదండరాం, అద్దంకి దయాకర్, డా. మహమ్మద్ రియాజ్ మీరందరూ ముఖ్యమంత్రికి సలహాలు, సూచనలు ఇస్తూ సంప్రదింపులు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు.

## త్రివేణిలో ఘనంగా డాక్టర్స్ డే

**లక్ష్మీదేవిపల్లి, జూలై 1 – ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బిదన్ చంద్రరాయ్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ అంజలి ఘటించారు. వైద్యో నారాయణ హరి అనే సూక్తి సమాజంలో వైద్యుల గొప్పదనాన్ని, అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, రాంమూర్తి, సూర్యనారాయణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య



పాల్గొన్నారు.

## మైలారం రాగి గనులను పున: ప్రారంభించాలి...

**- కేంద్రమంత్రికిషన్ రెడ్డికి వినతి పత్రం అందించిన బిజెపి నేతలు**

**లక్ష్మీదేవిపల్లి, జూలై 1 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని మైలారంలో గల రాగి గనులను పునః ప్రారంభించాలని బిజెపి పార్టీ మండల కమిటీ అధ్యక్షులు మాలోత్ గాంధీ కోరారు. మంగళవారం ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందించారు. మైలారంలోని రాగి గనులను మూసి వేయడం వల్ల వేలాదిమంది ప్రజలు జీవనోపాధి కోల్పోయారు అని తెలిపారు . మూసివేసిన రాగి గనుల్లో నిక్షేపాలు ఉన్నాయని, ఆ నిక్షేపాలను వెలికి తీయడం వల్ల పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు జీవనోపాధి లభిస్తుందని



పేర్కొన్నారు. కున్నేళ్లపాటు ఈ గనులను నిర్వహించడం వల్ల సదరుగనుల్లో ఉద్యోగం చేసుకునే నిరుద్యోగులతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న పేదలకు జీవన భృతి కలుగుతుందన్నారు. పూర్తి గిరిజన ప్రాంతంలో ఉన్న మైలారం రాగి గనులను తిరిగి ప్రారంభించే విధంగా మైనింగ్ శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి సదరు రాగి గనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కమిటీ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, బిజెపి టీచర్ సెల్ కమిటీ అధ్యక్షులు హాతిరాం నాయక్, బాలాజీ నాయక్, శంభు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పేరు చెప్పి బెదిరింపులు

**- ప్రభాత్‌నగర్‌లో భూదందాకు పాల్పడుతున్న పెద్ద మనుషులు**

**- పోలీసులు, అధికారుల అండదండలతో దారుణం**

**- విలేఖరుల సమావేశంలో బాధితులు**

**పాల్వంచ, జూలై 1 – ప్రభాతవార్త:**

తమకు ఉమ్మడిఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి బాగా తెలుసు... ఆయన కుటుంబం వ్యవహారాలు చూసుకునే మేనేజర్‌ను నేను అని ఓ పెద్దాయన, మంత్రి కొడుకు కంపెనీలో పనిచేస్తూ మంత్రి కొడుకు వద్ద పీఏగా ఉన్నానని అతని కొడుకు ఇద్దరూ కలిసి నయా దందాకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని అడిగితే తమకు మంత్రి అండ ఉందని, ఎవరైనా ఎక్కువ మాట్లాడితే మీమ్మల్ని బదిలీ చేయిస్తామంటూ అధికారులను సైతం బెదిరిస్తున్నారు. ఈ నేపధ్యంలో పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ... పాల్వంచ మండలం ప్రభాత్ నగర్ గ్రామస్థులు భూ కబ్జాలు, దౌర్జన్యాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సామన్నారెడ్డి, యాస సతీష్, నిమ్మల మోహన్ రెడ్డిలతో కూడిన జన్నారెడ్డి గ్యాంగ్ అధికార పార్టీ నాయకులుగా, మంత్రి పీఏల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూ అనుమతులు, గుత్తాధిపత్యం, గ్రామంలో భూముల కొనుగోలు, అమ్మకాలకు, జేసీబీలు,




బోర్వెల్ మిషన్ల వాడకానికి ఈ గ్యాంగ్ అనుమతి తప్పనిసరి, లేకపోతే వారు మరింతగా వేదింపులకు గురి చేస్తారన్నారు. అక్రమ తవ్వకాలు, కబ్జాలు, కిన్నెరసాని కాల్వల నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు, గ్రామ పంచాయతీ బావి భూమి కబ్జా ఇలా ఎన్నో దారుణాలకు పాల్పడుతున్నారని, పోలీసుల సహకారంతో భూ వివాదాల్లో అమాయకులపైనే తప్పుడు కేసులు పెట్టడానికి పోలీసులు ఈ గ్యాంగ్‌కు సహకరిస్తున్నారని ఆరోపించారు. అప్పుల పేరుతో భూములు లాక్కోవడం, అనారోగ్యంతో ఉన్న సామ ఎల్లమ్మ, వికలాంగురాలు బద్ది నాగమణి వంటి వారి భూములను అప్పులు, నకిలీ పట్టాల పేరుతో కబ్జా చేశారని, అధికార పార్టీ నాయకులపైనా దౌర్జన్యం చేస్తున్నారని, అధికార పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడి భూమిని సైతం కమీషన్ ఇవ్వలేదనే కారణంతో వివాదంలోకి లాగారన్నారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కలెక్టర్‌ను కోరారు.

## భూ వివాదంలో వాస్తవాలను పరిశీలించకుండా సిపిఐ పార్టీపై నింద మోపడం దుర్మార్గం

**పాల్వంచ టౌన్, జూలై 1 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండలో భూ వివాదంలో సిపిఐ పార్టీ వల్లనే జరిగిందని నిందలు వేయడం రాజకీయ దురుద్దేశంతో చేసే ఆరోపణలని. భూమి వివాదం అంశంపై ఈరోజు పాల్వంచ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం లో సిపిఐ పార్టీ మండల నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ... బంద్రుగొండలో 20 సంవత్సరాల క్రితం భూమి అమ్ముకున్న వారికి మద్దతుగా కొందరు నిలబడి కొనుక్కున్న వారిపై. అమ్ముకున్న వారిని రెచ్చగొట్టి గొడవలకు దారి తీయడమే కాకుండా వారి వక్రబుద్ధిని సమర్థించుకునేందుకు సిపిఐ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయడం తగదని. వాస్తవ అవాస్తవాలు తెలిసి కూడా ఇలా మాట్లాడడం సమంజసం కాదని. ఇరు వర్గాలు కూర్చొని మాట్లాడుకునే అవకాశం మొదట ఉన్నప్పటికీ కొందరి ప్రోద్బలం వల్ల భూ సమస్య గొడవలకు దారితీసింది అనేది అందరికీ తెలిసిన నగ్నసత్యం అని గమనించాలని ఎవరు, ఎవరిపై అనవసరంగా గొడవలకు వెళ్లేందుకు కారణమవుతున్నారో కూడా ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. బాధిత రైతు నెల్లెల వెంకటయ్య మాట్లాడుతూ... 2005 లో భూతం సక్కుబాయి అను వ్యక్తి తన తల్లిదండ్రులను తదనంతరం వరకు పోషించి ,అన్ని



ఖర్చులు భరించినందున తనకు తల్లిదండ్రుల ద్వారా వచ్చిన 135 సర్వే నెంబర్ లో. 3.20.గుంటల భూమిని తన కుటుంబ అవసరాల ఖర్చుల నిమిత్తం. డోలు ముత్తమ్మ అను వ్యక్తికి అమ్ముకుని ఆ రోజే కాగితంపై ఆ భూమి తనకు ఎలా సంక్రమించిందో, దాన్ని తన అవసరాల కోసం ఎవరికి అమ్ముకుంటున్నదో అనే వివరాలను పొందుపరచడమే కాకుండా ఈ భూమిపై నాకు గాని నా తరపు వారికి ఎవరికీ కూడా ఎటువంటి అభ్యంతరాలు లేవని. నాపై అవతలి వారిని రెచ్చగొట్టి గొడవకు పంపించడం, నన్ను, నా కుటుంబీకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా నాపై, నా కుటుంబ సభ్యులపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని విలేకరుల ముందు ఆవేదనతో వాపోయాడు. ఈ సమావేశంలో నెల్లెల వెంకటయ్య కుటుంబ సభ్యులు., డోలు ముత్తమ్మ ఆమె కుమార్తె గ్రామ పెద్దలు, సాక్షులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**పెనుబల్లి, జూలై 01, ప్రభాతవార్త :**



మద్యానికి బానిసై మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన బొల్లిపోగు శివ (33) మద్యానికి బానిసై సోమవారం ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఖమ్మంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. డ్రైవర్ గా పని చేస్తున్న మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు సోదరి వెంకటరమణ ఫిర్యాదు మేరకు వియం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## కూవైట్‌లో జిల్లావాసి దుర్మరణం

**- రోడ్డు ప్రమాదంలో సయ్యద్ అనీష్ మృతి**



**లక్ష్మీదేవిపల్లి, జూలై 1 – ప్రభాతవార్త:**

కువైట్లో ఉద్యోగం చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీకి చెందిన సయ్యద్ అనీశ్(45) దక్షిణాఫ్రికా దేశం కాంగోలో జరిగిన రహదారి ప్రమాదంలో మంగళవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి సయ్యద్ అక్రం విశ్రాంత సింగరేణి. ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో పెద్ద కొడుకు అనీష్ పదేళ్ల క్రితం దుబాయి దేశం వెళ్లిన అనీశ్ అక్కడి కన్స్ట్రక్షన్ కంపెనీల్లో విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో భాగంగా కాంగో వెళ్లిన ఆయన కారులో ప్రయాణిస్తుండగా జరిగిన ప్రమాదంలో అక్కడిక్కడే మృతిచెందారు ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాద సంఘటనను అక్కడి దేశస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా వారు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి అధైర్యపడవద్దని అండగా ఉంటామని ఓదార్చారు.





## ఘనంగా ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**చుంచుపల్లి, జూలై 1 – ప్రభాతవార్త:**

లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని చుంచుపల్లి తండాలో నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ పాల్గొని జెండా ఎగురవేశారు. 1997 జూలై 1న మా తండాలో మా రాజ్యం మేము ఎంత మందో మాకు అంత మాట గిరిజనులను రాజ్యాధికారమే అతిమ లక్ష్యం దిశగా గిరిజనుల హక్కులసాధన, చట్టాల పరిరక్షణ కోసం నాటి నుండి నేటి వరకు ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో నాటి నుండి నేటి వరకు పోరాటాలు చేస్తున్న సంఘం లంబాడి హక్కుల పోరాట సమితి అని న్యాయవాది బానోత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నునావత్ బాలాజీ నాయక్, జిల్లా లీగల్ అడ్వైజర్ న్యాయవాది రాధాకృష్ణ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శిలు శ్రీను నాయక్, వస్త్రం నాయక్, నవీన్ నాయక్, రఘునాయక్, కౌసల్య , బుజ్జి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ప్రగల్లపల్లితోనే సాగునీటి సమస్యకి పరిష్కారం

-మిగిలిన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి
-ప్రజల్ని సిపిఐ నుండి విడదీయుట ఎవరి తరం కాదు
-నూరేళ్ల ఉత్సాహంతో ముందుకు సాగుదాం
-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ప్రగళ్ల పల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి దుమ్ముగూడెం మండలాన్ని సస్యశ్యామలం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగోలు వివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ 20 మండల మహాసభ ఎర్ర ఎర్రజెండాల రెపరెపల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ ఆవిష్కరించారు. కిలిమి ఎల్లారెడ్డి పాయం ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో పాషా మాట్లాడుతూ దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ తో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగి సార్వంతమైన నేలను కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి దృష్టికి కూనం నేని సాంబశివరావు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రగల్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పేరుతో ఇక్కడ భూములు కోల్పోతే మరోచోట రైతులు లాభపడుతున్నారని తెలిపారు. అందుకోసం ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మాత్రమే ఈ ప్రాంత రైతాంగానికి సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వందల బీడు భూములు సాగులోకి వస్తాయని గుర్తు చేశారు. దీంతోపాటు భద్రాచలం సమీప ఐదు



గ్రామపంచాయతీలు తెలంగాణలో విలీలను చేయాలని వివరించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో పోడు సాగుదారులపై ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఎల్లగొట్టాలని ప్రయత్నం చేసినప్పటికీ ఎప్పటికప్పుడు సిపిఐ సాగుదారులకు అండగా ఉండి ముందుకు నడిపించింది అన్నారు. అయినప్పటికీ ఇంకా ఈ ప్రాంతంలో కొందరు రైతులు పట్టాలు ఇవ్వలేదని వారికి ప్రభుత్వం గుర్తించి పట్టాలు ఇప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని లేదంటే ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. నిరుపేద ప్రజలకు కనీస వసతులైన విద్యా వైద్యం త్రాగునీరు సాగునీరు విద్యుత్ సౌకర్యాలను కల్పించడంలో సిపిఐ పూర్తిగా పోరాటాలు చేసిన ఫలితంగానే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసింది అన్నారు. ఎక్కడ అధికారంలో ఉన్న లేకున్నా ప్రతినిత్యం పేదల ప్రక్షాళన నిలబడింది సిపిఐ మాత్రమేఅని గుర్తు చేశారు. రైతులకు స్వామినాదన్ సిఫారసు మేరకు మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎర్రజెండా ఉద్యమాలకు భయపడి ప్రభుత్వ పాలనలో పథకాలను అమలుపరచటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చిన నేటికీ చెక్కుచెదరకుండా పార్టీ మనుగడ ఉందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య మాట్లాడుతూ పోడు సాగుతారులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న రైతులను గుర్తించి పోడు సాగుదారులకు పట్టాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. నాడు ఫారెస్ట్ పోలీస్ అధికారుల దారులను తిప్పుకొట్టి ఉద్యమాల నిర్వహించడం ద్వారా ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు అన్యాయం చేస్తే సిపిఐ ఊరుకోదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు, బొల్లోజు వేణు, పాయం ఎర్రయ్య, మడకం ముత్తయ్య, కాకా వెంకటేశ్వర్లు, పాయం రాజు తదితరులు పాల్గొన్నారు.


**-సీపీఐ మండల నూతన కమిటీ ఎన్నిక**

సిపి నూతన మండల కమిటీని మంగళవారం వివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన 20వ మండల మహాసభలో ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా బొల్లోజు వేణు, సహాయ కార్యదర్శిగా తాటిపూడి రమేష్, కాకా వెంకటేశ్వర్లుతో పాటు 53 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు

బూర్గంపహాడ్, జూలై 2, ప్రభాతవార్త:

నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించి సంపూర్ణ ఆరోగ్యం అందరికీ ఉండాలని లక్ష్యంతో వైద్యులు వారి సేవలు అందించడం అభినందదాయకమని అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తున్నారని మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మొరం పల్లి బంజర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్యశాల అందించడం ఎంతో కష్టతరమైనప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని అన్నారు. తమ ఆరోగ్యాన్ని పక్కనపెట్టి నిత్యం ప్రజల ఆరోగ్యంగా ఉండాలని పరితపిస్తూ ఎండలు ,వానలు, చలి అన్ని కాలంలో వైద్య రంగాన్ని సేవా రంగంగా మార్చుకొని ఉద్యోగం చేస్తున్న వైద్యులకు ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు



తెలపాలన్నారు. బంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ సాహితి సేవలు మరువలేమన్నారు. డాక్టర్ చదువుకొని మొట్టమొదటిగా మోరంపల్లి బంజరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన ఉద్యోగాన్ని ప్రారంభించడం ప్రారంభించిన ఆరంభంలోనే ప్రజలకు, రోగులకు, తన తోటి సిబ్బందిని సమన్వయం చేసుకొని మండలంలో వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. సీజన్ కాలం ఆసన్నం కావడంతో వైద్య రంగానికి తాము అండగా నిలబడతామని వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సమన్వయంతో ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా వైద్య సేవలు అందించడం అలాంటి వృత్తిలో ఉన్నవారికి చేయూత ట్రస్ట్ సన్మాన కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ప్రధానంగా నిరుపేద కుటుంబంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు వారి ఆరోగ్య దృష్ట్యా ఆర్థిక సహాయం అందించడానికి ముందుగా వైద్య రంగాన్ని ఎంచుకొని ఆ తర్వాత విద్య రంగాన్ని ఎంచుకున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలు వారు చేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. మండలానికి తాను వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కే. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, సభ్యులు శనగ మల్లేశ్వరరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఆయుర్వేద డాక్టర్ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి భవాని, హెచ్ వీలు రమణ, వెంకట నరసమ్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలి

-భద్రాచలం ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, తిరుపతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రామాలయం ప్రాంతం లో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పట్టణ





ఎస్ఐలు రామకృష్ణ, స్వప్నలు మాట్లాడుతూ ..మాదకద్రవ్యాలు యువతను , ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో పడి మీ ఆరోగ్యాలను జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని సూచించారు. అలాగే సమాజం పట్ల ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా నడవాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు బాధ్యత చేపట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకం తెలిసిన యెడల పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల శ్రీను, రామ్మూర్తి, రాంబాబు ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# మొక్కలు నాటిన భద్రాద్రి దేవస్థానం అర్చక,ఉద్యోగ సంఘ నాయకులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు మంగళవారం వన మహోత్సవాన్ని పురస్కరి ంచుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సంబ ంధించిన కార్యాలయం ఆవరణంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భవాని రామకృష్ణ, శ్రావణ్ కుమార్,ఈఈ రవీంద్రనాథ్, సీసీ శ్రీనివాస్ రెడ్డి, సూపర్డెంట్ కత్తి శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు, కార్యాలయం సిబ్బందిపాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

జూలై 1న జాతీయ వైద్యుల, చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ క్యాంప్ కూనవరం రోడ్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ హాజరై, వైద్యులు మరియు ఆర్థిక నిపుణుల సేవలను కొనియాడారు. ఆయన రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న ప్రజాసేవ కార్యక్రమాలను అభినందించారు.కార్యక్రమానికి ప్రెసిడెంట్ వి. వరలక్ష్మి, అసిస్టెంట్ గవర్నర్ పి.మహాలక్ష్మి, ప్రెసిడెంట్ తక్షణ పూర్వ అధ్యక్షుడు దారా బాలాజీ రావు, ఎలెక్ట్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ డా.ఎం.రామకృష్ణ, చీఫ్ అడ్వైజర్ పూర్వ అధ్యక్షులు యశోదా రాంబాబు, సెక్రటరీ పి.బాల కృష్ణ మహేంద్ర, కోశాధికారి పి. హరి ప్రసన్న కుమార్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా వైద్యులు డా.ఎం. రామకృష్ణ, డా.జగదీష్, డా.సాత్విక, డా.భరణి, డా.నికిత, డా.అజిత్ రెడ్డి, డా.సాయి తేజ రెడ్డి, డా. మోనికా రెడ్డి, డా. స్పందన, డా.లోకేష్, డా.సంతోష్, డా.విజయ్ కిషోర్ రెడ్డి, డా. నజీల్ మొహమ్మద్, డా. షంషాద్‌లను, చార్టర్డ్ అకౌంటెంట్స్ సౌజన్య,పి.బాలశ్రీకృష్ణ మహేంద్రలనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు వీరయ్య, రాజారెడ్డి , రఫీ, జకరయ్య, ముని కేశవ్, నాగేశ్వరరావు, ప్రభాకర్ గుప్తా, సభ్యులు చలపతి, నరసింహారావు, శంకర్ రెడ్డి, విద్యాసాగర్, వందవాసు శ్రీనివాస్, వి. రాజశేఖర్, విక్టోరియా, ఎల్. వెంకటేశ్వర్లు, పి. రాజేష్, వి. సంబశివ, బి. స్వరూప్ పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా డా.రుక్మాకర్‌రెడ్డికి సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రుక్మాకర్‌రెడ్డిని సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ... వైద్యుల యొక్క గొప్పదనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా మొక్కతో శుభాకాంక్షలు

కొత్తగూడెం టౌన్, జూలై 1 - ప్రభాతవార్త:

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయ నేచర్ క్యూర్ సెంటర్ నిర్వాహకులు, నేచురోపతి ప్రాక్టీషనర్, హీలర్. జి. సుగుణారావు కు, మొక్కల ప్రేమికురాలు చిన్నారి నైనికా రజ్వా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారితో పాటు శుభాకాంక్షలు అందజేసినవారిలో మొక్కలప్రేమికుడు, హరిత దీక్ష వ్యవస్థాపకులు, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, తెలుగు వెలుగు ఛానెల్ అధినేత పూర్ణ చందర్ రావు, ప్రకృతి ఆశ్రమం సభ్యులు దయానంద సాగర్, శోభారాణి లు పాల్గొన్నారు. కాగా..ఇటీవల చిన్నవయసులోనే ప్రకృతి పరిరక్షణలో



బాగంగా శుభాశుభ కార్యక్రమాలకు, ప్రత్యేకత కలిగిన రోజులను పురస్కరించుకొని మొక్కలతో శుభాకాంక్షలు, అభినందనలుతెలియ చేస్తున్న చిన్నారి నైనికా రజ్వా ను, ఆమెకు తోడ్పాటు అందిస్తున్న తండ్రి దశరథ్ రాజ్వాలను సుగుణా రావు, పూర్ణచంద్రరావు, రాజశేఖర్‌లు అభినందించారు.

# జులై 9న జరుగు సింగరేణి సమ్మెను జయప్రదం చేయండి

**- అన్ని సంఘాల అఖిలపక్ష సమావేశం...**

రుద్రంపూర్, జూలై 1 - ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరుగు దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెలో భాగంగా సింగరేణిలో సమ్మె ను విజయవంతం చేయుటకు ఏఐటీయుసి, ఐఎన్‌టీసి, సిఐటీయు, టీబిజికెఎస్, ఐఫ్‌టీయు, తదితర సంఘాలతో అఖిలపక్ష సన్నాహక సమావేశం రుద్రంపూర్ సిపిఐ ఆఫీస్‌లో జరిగినది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం చేపడుతున్న కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక నియంతృత్వ విధానాలకు నిరసనగా జరుగు సింగరేణి సమ్మె లో కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది. ఇందులో భాగంగా రేపు బుధవారం ఉ 7.00గంటలకు జికెఓసీలో అఖిల



పక్ష సంఘాల ఆధ్వర్యంలో గేట్ మీటింగ్‌ను ఏర్పాటు తెలియజేయడమైనది. ఈ సమావేశంలో ఏఐటీయు సి నుండి మల్లికార్జున్, ఐ ఎన్ టీ యు సి నుండి ఎండీ రజాక్, సి ఐ టీ యు నుండి విజయగిరి శ్రీనివాస్, టీ బి జి కె ఎస్ నుండి గడప రాజయ్య అదేవిదంగా జి వీరాస్వామి, ఎస్ కె గౌస్, శేషగిరి, సాంబమూర్తి, హుమాయూన్, ఎం ఎస్ కె ప్రసాద్, శ్రీనివాస్, చిలక రాజయ్య, గోపు కుమార్, మల్లారపు కొమరయ్య, మల్లికార్జున్, సీతారామరాజు, సి హెచ్ కుమార్, సమ్మయ్య, భానుకమల్, టీ వెంకటేశ్వర్లు, కొమరయ్య, దశరద్, తదితరులు పాల్గొన్నారు.

# భైరి శ్రీనివాసన్ సేవలు అభినందనీయం

కొత్తగూడెం టౌన్, జూలై 1 - ప్రభాతవార్త:

ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రంలో 35 సంవత్సరాల పాటు వివిధ హోదాలో పని చేసిన భైరి శ్రీనివాసన్ సేవలు అభినందనీయమని వక్తలు అన్నారు. సోమవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ అధికారి కొలిపాక శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ఆయన శ్రోతలను అలరించడానికి అనేక కార్యక్రమాలను రూపొందించాలని అన్నారు ఆయన ఆధ్వర్యంలో రూపొందిన " మరో ప్రపంచంఖి



కార్యక్రమానికి జాతీయస్థాయి అవార్డు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు బాబు సింగ్, ప్రభాకర్ రావు, ఎస్.స్వామి సిబ్బంది, ఆర్జేలు, కుటుంబ సభులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం సింగరేణి, జూలై 1 - ప్రభాతవార్త:



కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో మంగళవారం నాడు జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంవో మాట్లాడుతూ... డాక్టర్ బీసీ రాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం 1991 నుండి ప్రతి ఏడాది జులై 1వ తేదీ ని డాక్టర్స్ డే గా జరుపుకుంటున్నామని తెలియజేశారు. 'వైద్యో నారాయణో హరి' అన్నది భారతీయ సంస్కృతి అని, ప్రాణం పోసేది బ్రహ్మ అయితే.. పునర్జన్మ నిచ్చేది వైద్యులు.. అని అన్నారు. వైద్యుడు దేవుడితో సమానం అని కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే అని పునరుద్ఘాటించారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందిస్తున్నందుకు సింగరేణి డాక్టర్లను అభినందించారు.



సింగరేణి సంస్థ కార్మికుల మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సింగరేణి యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తముగా అన్ని ఆసుపత్రులలో లో అన్ని రకాల సౌకర్యాలనుమెరుగుపరచుకున్నామని మరియు స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని కావున సాధ్యమైనంత మేరకు రిఫరల్స్ ను తగ్గిస్తూ, కార్మికులకు మెరుగైన వైద్యాన్ని మన దగ్గరే అంధించాలని తెలిపారు. మందుల కొరతను కూడా తగ్గించామని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్లు అందరూ పతిజ్ఞ చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన డాక్టర్స్ మాలతి, టి ఆనంద్ సుధాకర్, ఆర్.కృష్ణ మూర్తి, హనుమంత రావు, జేఏ.రవి కుమార్, ఎస్.శ్రీనివాస రెడ్డిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు అందరూ కలిసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ లు ఎం.ఉష, జి.సునీల, గైనకాలజిస్ట్ మాలతి, డివై.పిఎం పి బొశ్వంత్ అవినాష్, ఇతర వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన నాటక పోటీలు

పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా పాకాల పాటి క్రిష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం వారి ఆధ్వర్యంలో పాల్వంచ శ్రీ



సీతారామ కళ్యాణమండపంలో జరుగుతున్న నాటక పోటీలు ముగిశాయి. ఈ పోటీల్లో రంగస్థల పౌరాణిక నారదుని పాత్రలో ఖాసిం ప్రేక్షకులని అలరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... ఖాసిం చాలా బాగా చెసావు అని అభినందించారు. ఖాసిం కి షీల్డ్ ప్రశాంత అందజేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నిరుద్యోగ యువత కోసం రేపు ఇంటర్వ్యూలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 1 - ప్రభాతవార్త:

శ్రీరాం ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్తగూడెంలోని వివిధ విభాగాల్లో పనిచేసేందుకు మొత్తం 50 ఖాళీలకు గాను ఉద్యోగాలు కల్పించేందుకు ఉపుఆధి కల్పనశాఖ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరాం ఒక ప్రకటనలో తెలిపారు. బాబూక్యాంప్‌లోని చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోఈ ఇంటర్వ్యూలు ఉంటాయని, 18 నుంచి 30 ఏళ్ల లోపు వయస్సు ఉన్న యువతీ యువకులు అర్హులని తెలిపారు. అర్హులైన వారు అన్ని సర్టిఫికెట్స్, జిరాక్సులతో హాజరుకావాలని, మరింత సమాచారం కోసం 9866246636 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ఉద్యమకారుల ఆశయాల కోసం పనిచేస్తాం

**- ఘనంగా ఎలాచ్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**- జెండా ఎగురవేసిన రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్నాయక్**

కొత్తగూడెం టౌన్, జూలై 1 - ప్రభాతవార్త:



మారోజు వీరన్న, ఠానునాయక్ల ఆశయాలు, వారి లక్ష్యాల సాధన కోసం పనిచేస్తామని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్హాచ్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గుగు రాజేష్ నాయక్ స్పష్టం చేశారు. ఎలెచ్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. తొలుత జెండాను ఆవిష్కరించి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్నాయక్ మాట్లాడారు. కొండల్లో, కోనల్లో, ఆడవుల్లో కొట్టుమిట్టాడుతున్న లంబాడీ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించడానికి 1997లో ఎలాచ్పీఎస్ ఆవిర్భవించిందని, ఆనాటి ను నేటి వరకు లంబాడీ హక్కుల కోసం అలుపెరుగకుండా పోరాటాలు, ఉద్యమాలు చేస్తూనే ఉన్నామన్నారు. మా తండాలో మా రాజ్యం నినాదంతో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను పంచాయతీలుగా గుర్తించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేసి జాతిని జాగృతం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబా జనాభాను బహిర్గతం చేయాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న అన్నీ రకాల భూములకు పట్టాలివ్వాలని, తెలంగాణ మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని, గోర్బైలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్రప్రభుత్వం 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్యా నాయక్, భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ మల్లెల రామనాథం, ఆదివాసీ పొలిటికల్ జాక్ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, ఆదివాసీ, గిరిజన, ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘాల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు ఇర్పా ప్రకాష్, రమేష్, జుంకీలాల్, బోడాలాలు, ఉపేందర్నాయక్, చిట్టిబాబు గోబ్రియానాయక్, నెహ్రూ నాయక్, కృష్ణ, రాము, ల ఎలెచ్పీఎస్ జిల్లా నాయకులు లాలు నాయక్, మశల్ నాయక్, వీరన్న, నగేష్, నీలావర్ధన్, రంగా, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి

**- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో దుర్ఘటన**

**- పురిటిలోనే బిడ్డను కోల్పోయిన గిరిజన మహిళ**

**- వైద్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్**

**పాల్వంచ క్రైం, జూలై 1 - ప్రభాతవార్త:**

నెలలు నిండాయి... ఇంకా కొన్ని క్షణాల్లో తన బిడ్డ ఈ భూమిమీదకు వచ్చేస్తుంది... తొమ్మిది నెలలు కడుపులో మోసి పురిటి నొప్పులు భరించి ఆ బాధనంతా మర్చిపోయేలా తన బిడ్డ చేస్తుంది... తమ ప్రేమకు ప్రతీరూపంగా కడుపులో పెరుగుతున్న తమ బిడ్డను చూసుకుందామని ఎదురుచూసిన ఆ భార్యభర్తలకు చేదు అనుభవం ఎదురైంది. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి వైద్యులు ఉన్నారు, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు... అధికారుల కుటుంబ సభ్యులకే కాదు సామాన్యులకు కూడా అదే వైద్యం అందిస్తున్నారంటే నిజమే అనుకొని వెళ్లిన వారికి కన్నీళ్లే మిగిలాయి. ఎన్నో ఆశలతో ఆస్పత్రి గుమ్మంలో అడుగుపెట్టిన ఆ నిండు గర్భిణీ కన్నీరు మున్నీరుగా విలపించింది. ఉదయం 6 గంటలకే ఆస్పత్రికి వెళ్లగా డాక్టర్లు నిర్లక్ష్యం చేసి మద్యాహ్నాం ఒంటి గంట వరకు ఉంచి ఆ తర్వాత బిడ్డ చనిపోయాడు, ఆపరేషన్ చేయాలని ఓ సినిమా స్టైల్‌లో డాక్టర్లు కూడా నిరూపించారు. అయితే తన బిడ్డ ఇక లేడని తెలుసుకున్న బాలింత, ఆమె భర్త ఇద్దరూ విలపించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...



బిడ్డను పోగొట్టుకున్న మహిళ, ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యులు

లక్ష్మీదేవిపల్లి మండలం తోకబందాలకు చెందిన కరుణ నిండు గర్భిణీ కావడంతో తన పుట్టినిల్లు అయిన పాల్వంచ మండలం మందెరికలపాడులో తల్లిగారింటికి పురుడుకు వచ్చింది. అయితే పురిటినొప్పులు రావడంతో మంగళవారం ఉదయం 6 గంటలకే బయల్దేరి ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడ ఉన్న వైద్యులు ఆమెను పరీక్షించి అంతా బాగానే ఉందని చెప్పారు. అయితే మద్యాహ్నాం వరకు ఆస్పత్రిలోనే ఉంచిన తర్వాత మద్యాహ్నాంఒంటిగంట సమయంలో మరలా పరీక్షించి బిడ్డ చనిపోయింది, ఉమ్మనీరు తాగింది, పేగులు మెడలో ఉన్నాయని అర్జెంట్‌గా ఆపరేషన్ చేయాలని చెప్పి ఆపరేషన్ చేసి మృత శిశువును బయటికి తీశారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. బంధువులంతా వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. తమ వల్ల కాదని చెప్తే ప్రైవేట్ ఆస్పత్రికి అయినా వెళ్లే వారమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్స్ డే రోజు ఇలాంటి సంఘటన జరగడంతో వైద్యుల తీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

# సమాజా సేవలో వైద్య వృత్తి పవిత్రమైనది

**- అనతికాలంలోనే అందరి మన్ననలు అందుకున్న వైద్యులు**

**- డాక్టర్ తనూజా, డాక్టర్ వెంకట ప్రకాష్**

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

సమాజా సేవలో వైద్యవృత్తి అతి పవిత్రమైనదని వైద్య సిబ్బంది అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే దినోత్సవాన్ని పునస్కరించుకొని చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ కనకం తనూజా డాక్టర్ వెంకట ప్రకాష్ లను వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న డాక్టర్ బి.సి రారు జయంతి, వర్ధంతి సందర్భంగా 1976 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా జూలై 1వ తేదీన డాక్టర్స్ డే ను నిర్వహిస్తుందన్నారు. సమాజంలో నిరుపేదలకు ఎటువంటి లాభా పేక్ష లేకుండా వైద్య సేవలు అందిస్తున్నది డాక్టర్లే అని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దేవుళ్ళు డాక్టర్లు అని వారు కొనియాడారు. గత మూడు సంవత్సరాల నుంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య



సేవలు అందిస్తున్న డాక్టర్లు తనూజా, వెంకట ప్రకాష్, అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందారని అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరు మారాలన్నారు. మారుమూల పల్లెలో, తండాల్లో, కొంతమంది అజ్ఞానంతో ఇంకా నాటు వైద్యం తీసుకుంటున్నారని, దీనివల్ల ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం కేటాయించిన 108 వాహనాలను సద్వినియోగం చేసుకోని సరైన సమయంలో వైద్యం చేయించుకోవాలని కోరారు. డాక్టర్స్ డే సందర్భంగా తమను గుర్తించి సత్కరించిన వైద్య సిబ్బందికి, హెడ్ నర్సు లకు, ఫార్మా సిస్టర్, ల్యాబ్ సిబ్బందికి, ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు.

# మావోలపై పోలీసులు డేగ కన్ను

**- అసాంఘిక వ్యక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు**

**- డీఎస్పీ చంద్రబాను**

**- ఆదివాసి కుటుంబాలకు సోలార్ విద్యుత్ దీపాలు పంపిణీ**

**ఆళ్లపల్లి జూలై 01 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అతి మారుమూల ప్రాంతంలో ఆళ్లపల్లి మండలంలో ఉండెవి ఆదివాసి గ్రామాలు ఆ గ్రామాలలో నివసించే ఆదివాసులు చుట్టూ అరణ్యంతో కొండ కోనల మధ్య ఆవాసం సాంప్రదాయాల కట్టుబాటులతో జీవనం సాగిస్తున్న ఆదివాసులు చత్తీస్గడ్ రాష్ట్రంలో మావోయిస్టులు ఎక్కువ సంసరించడంతో వరుసగా ఎన్కౌంటర్లు ఎదురు కాల్పులు అరెస్టులు వలన మావోల అలజడులతో అనుకోని ఉన్న తెలంగాణ రాష్ట్రాంలో సరిహద్దు గ్రామాలలో మావోయిస్టులు ప్రవేశించే అవకాశం ఉన్నందున పోలీసులు మావోలపై డేగ కన్ను వేయడం జరిగిందని సరిహద్దు ఉన్న ఆదివాసి గ్రామాలలో ముందస్తుగా గొత్తి కోయల ఆధారం చేసుకుని మావోయిస్టులు అసాంఘిక వ్యక్తులు ప్రవేశించడం జరుగుతుందని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఓఎస్డి నరేందర్ ఆదేశాల మేరకు కిచ్చెనపల్లి ఈదుల్ల గ్రామాలలో టేకులపల్లి సిఐ సురేష్ ఆధ్వర్యంలో అక్కడ ఉన్న ఆదివాసులు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క స్థితిగతులను సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఆదివాసి గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మావోల అలజడులు తెలంగాణ రాష్ట్రంలో లేవని సరిహద్దు ఆనుకోని ఉన్న ఛత్తీస్గఢ్ మావోలు తమ రక్షణ వారి ఉనికి కోసం తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి గ్రామాలపై ప్రభావం చూపెడుతుందని దానిని దృష్టిలో ఉంచుకొని ఆదివాసి గ్రామాలలో ఉండే ప్రజలు పోలీసులకు సహకరించాలని అసాంఘిక వ్యక్తులు తమ గ్రామాలలో కి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాలలో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు సంపాదించుకోవాలని యువత ఎక్కువ క్రీడలలో రాణించాలని వర్షాకాలంలో ఎక్కువగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని దాని దృష్టిలో ఉంచుకొని ఈ గ్రామాలలో సోలార్ విద్యుత్ దీపాలను పంపిణీ చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్ టీజి ఎస్పి స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.




# వైద్యో నారాయణో హరి...

**- వైద్యులు దేవునితో సమానం**

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:**



వైద్యులు దేవునితో సమానం అనీ, ప్రాణాలను కాపాడే దేవుళ్లను గౌరవించండం మనందరి కర్తవ్యమని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను కొత్వాల కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు డాక్టర్లను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా లక్షలాదిమంది రోగుల ప్రాణాలు కాపాడారన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ డాక్టర్లను గౌరవించడం సామాజిక భాధ్యత అనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి రాజు, డాక్టర్ సుందరం, డాక్టర్ మెహర్ క్రాంతి, డాక్టర్ తీ ప్రసాద్, డాక్టర్ కృష్ణ ప్రసాద్, కృష్ణయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, బాదర్ల జోషి కుమార్, పెద్దమ్మగుడి డైరెక్టర్ పెండ్లి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, మాలోత్ నందా నాయక్, బానోత్ బాలాజీ నాయక్, దంలోజి కామచారి, ధర్మసోత్ చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.18 వేలుకు జీతం పెంచాలి..

**- కార్మికుల డిమాండ్**

**- పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి**

**అన్నపురెడ్డిపల్లి, జులై 01, ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల కార్మికులు. పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని. అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి షబ్నా కు వినతిపత్రాన్ని కార్మికులు మంగళవారం ఇచ్చారు. గ్రామపంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ... గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీరు తదితర సేవలను బాధ్యతహితంగా సకాలంలో సక్రమంగా గ్రామాల్లో నిర్వర్తిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల జీతభత్యాలు సకాలంలో ప్రభుత్వం చెల్లించలేదని వాపోయారు. ఇప్పటికీ మూడు మాసాల జీతభత్యాలను ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. ప్రభుత్వం నెలవారీగా ఇచ్చే జీతం తోమ్మిది వేలు ఐదు వందలు రూపాయలను పద్దెనిమిది వేలు రూపాయలకు పెంచాలని. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెలా ఒకటో తేదీన జీతభత్యాలను చెల్లించాలని. కార్మికులు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసరాల సరుకుల ధరలతో కుటుంబ పోషణ ఆర్థిక భారంగా ఉందన్నారు. జీవో నెంబరు 51 ను రద్దుపరిచి. మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని.కార్మికుల ఆరోగ్యం పై ప్రభుత్వం దృష్టి సారించి. వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు వెంకట కృష్ణారావు, రామకృష్ణ, ఎస్కె నజీం పాషా, ఎం రామకృష్ణ, గోవర్ధన్, కొటా కిరణ్, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలు అస్తవ్యస్తం...

**- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనా అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు**

ప్రభాతవార్త ముదిగొండ:

కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ప్రజలందరూ అస్తవ్యస్తమయ్యారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కోటి అనంతరాములు నివాసములో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ గ్యారంటీల గురించి ప్రశ్నించి, వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేకతే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిస్థితి దారుణంగా ఉందని, సర్పంచ్ పదవి కాలం వెళ్ళి 19 నెలల అవుతున్నాయని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు కనీసం డీజిల్ కొట్టే పరిస్థితి కనపడుతుందని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు సర్పంచి ఆస్తి కాదని, అది రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకి ఇచ్చిన ఆస్తి అన్నారు. కెసిఆర్ పాలనలో విద్యకు పెద్దపీట వేసి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత నాటి ప్రభుత్వానిదన్నారు. కానీ నేటి గురుకులాల పరిస్థితి విద్యార్థుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితులకు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మనకు అన్ని తెలుసని అందుకే



మనం అన్ని విధాలుగా వైఫల్యం చెందారన్నారు. రైతు భీమా రైతులకు సకాలంలో చెల్లించకుండా అరకురగా చేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. దీంతో పాటు మండల పరిధిలో న్యూలక్ష్మీపురం, గంధసిరి, ముదిగొండ, పెద్దమండవ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఆయన పరామర్శించారు. లక్ష్యం పురం గ్రామానికి చెందిన నాలబాల కిరణ్ ని, గంధసిరి గ్రామానికి చెందిన రాజుల వెంకటేశ్వర్లు, చవట వంటి, శివంగుల వెంకటేశ్వర్లు, రౌతు వీరమ్మ, పెద్దమండ గ్రామానికి చెందిన కనగాల వెంకటేశ్వర్లు, ముదిగొండ గ్రామానికి చెందిన పొన్నం రవి, లను కుటుంబాలందరినీ పరామర్శించారు...ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పోట్ల ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, సీనియర్ నాయకులు కోటి అనంత రాములు, ధనియాకుల వీరస్వామి, బత్తుల వెంకటరావు, సామినేని నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, గురుమూర్తి, ఖాజా. పచ్చ సీతారామయ్య, కోడా బాబు, నాలాబాల కిరణ్, పాల్వంచ ధర్మ నాయుడు, రమేష్, తదితరులు ఉన్నారు.

## 3న రూ.600 కోట్ల అంచనతో జవహార్ లిఫ్ట్ ఇరిగేషన్కు భూమి పూజ

**- వంగవీడు గ్రామంలో సభాస్థలి హెలిపాడ్ కై ఏర్పాట్లు**

**- హాజరు కానున్న డిప్యూటీ సీఎం, మంత్రులు తుమ్మల, ఉత్తమ్, పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి**

మధిర జూలై 1 ప్రభాతవార్త :

ఈనెల 3న మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో వైరా నదిపై లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయమన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో మధిర ఎరుపాలెం మండలాల రైతాంగానికి సాగునీటిని అందించేందుకు గాను వైరా నదిపై వంగవీడు గ్రామం వద్ద సుమారు రూ 600 కోట్ల అంచనా తో జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను నిర్మించనున్నారు. సాగర్ ఆయకట్టు చివరి భూములు గా ఉన్న ఎర్రుపాలెం మధిర మండలాల వ్యవసాయ భూములకు సంబంధించి రెండవ జోన్లో సాగర్ నీటిని అందించేందుకుగాను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీల భాగంగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు రూపకల్పన చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏనుకూరు నుండి వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలను తరలించడం, తద్వారా రిజర్వాయర్ పరిధిలో ఉన్న ఏరు ద్వారా మధిరకు గోదావరి నీటిని తరలించి ప్రస్తుతం ఏర్పాటు చేయనున్న వంగవీటి జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మూడు పంపు షెడ్ల నుండి కాలువలను సాగర్ కాలువలకు అనుసంధానం చేసి నీటిని గ్రావిటీ ద్వారా చివరి భూములకు సాగునీటినందించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతున్నదని అధికారిక అంచనా. ఈ మేరకు సుమారు 250 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించవలసిన అవసరం ఉంది. ఇప్పటికే వైరా ఏరు పై జాలిముడి వద్ద ఆనకట్టను నిర్మించి మధిర బోనకల్ మండలాల రైతాంగానికి సాగు తాగునీటిని అందించడంతోపాటు ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేందుకు 2009 10 లో రూపకల్పన చేసి 2013లో పూర్తి చేయడం తెలిసిందే. ఈ క్రమంలోనే వంగవీడు వద్ద నిర్మించే లిఫ్ట్ స్కీం ద్వారా మధిర ఎర్రుపాలెం మండలాల్లో పూర్తిస్థాయిలో సాగర్ ఆయకట్టు కింద ఉన్న భూములను సస్యశ్యామలం చేసే బృహత్తర కార్యక్రమం కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు.



చేపట్టనున్న పనులకు కూడా భూమి పూజ చేయమన్నారు. కార్యక్రమం లో మధిర బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం, అనంతరం నియోజకవర్గంలో ఉన్న ఇరిగేషన్ స్కీములపై అధికారులతో మంత్రులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

**- రూ.6.45 కోట్లతో మధిర చెరువు అభివృద్ధి పనులకు భూమి పూజ**

కార్యక్రమాల్లో భాగంగా మధిర పెద్ద చెరువు పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన పనులకు గాను రూ.6.45 కోట్ల తో

**- భూమి పూజకు హాజరుకానున మంత్రులు :**

వంగవీటి గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయమన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి తోపాటు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.

**- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్, అధికారులు**



మంత్రుల పర్యటన నేపథ్యంలో వంగవీడు గ్రామంలో సభా స్థలం, మధిర పట్టణంలో హెలిపాడ్ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వైరా ఏసిపి రెహమాన్ ఆర్డీవో నరసింహారావు, ఐబి డీ. ఈ నాగబ్రహ్మం, సీఐ డీ మధు, తాసిల్దార్ రాంబాబు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పరిశీలించారు. వీరితోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్అద్దంకి రవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నాయకులు చావ వేణు, కర్నాటి రామారావు నిడమానూరు వంశీ తో పాటు పలువురు ఉన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన న్యాయవాదులు

మధిర జూలై 1 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి.రాజగోపాల్ ని మంగళవారం మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిశారు. ఈ సందర్భంగా మధిర కోర్టు లో ఖాళీగా వున్న కోర్టు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, కొత్త కోర్టు భవనాలను త్వరగా నిర్మించాలని ఆయనకు



విన్నవించారు . వీరి విన్నపానికి సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి త్వరలోనే పోస్టుల భర్తీతోపాటు భవన నిర్మాణాలు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని ఇచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి పుల్లారావు,సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సుంకు మోహన్ దాస్, చింతల గోపాల్, కట్టా పూర్ణచంద్రరావు,దేవరపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




## పలు గ్రామాలలో విపత్తుల నివారణ కమిటీ పరిశీలన

ఎర్రుపాలెం జూలై 1 ప్రభాతవార్త:



ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కొనసాగుతుండటంతో వరద ముంపు గురయ్యే పలు గ్రామాలను మండల విపత్తుల నివారణ కమిటీ మంగళవారం సందర్శించి పరిశీలించారు. గత సంవత్సరం జరిగిన విపత్తు నష్టాలను పునరావృత్తం కాకుండా నివారించేందుకు విపత్తులకు గురయ్యే ప్రదేశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలకు ఆయా గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉషా శారద,ఎంపీడీవో బి సురేందర్, ఏవో సాయి శివ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

బోనకల్, ప్రభాతవార్త :



జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మదాం శ్రీనివాసరావు అన్నారు. దీనిలో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ షేక్ ఖాదర్ బాబా(బుజ్జి మేస్త్రి) అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ మహాసభకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మదాం శ్రీనివాసరావు , జిల్లా అధ్యక్షులు ద్రోనోజ్ లక్ష్మయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ... జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో దేశంలో ఉన్న అన్ని రంగాల కార్మికుల యొక్క డిమాండ్లను నెరవేర్చాలని ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమ్మెలో బిజెపి మినహా దేశంలోని అన్ని కార్మిక రంగాలు పాల్గొనున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, అన్ని రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, సామాజిక భద్రతతో అందరినీ భాగస్వాములు చేయాలని, కేంద్రంలో నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ధారించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా కార్మికుల పని హక్కులను ప్రాథమిక హక్కులుగా గుర్తించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను ఆపాలని, వ్యవసాయ పనిముట్లు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జీఎస్టీ తొలగించాలని, విత్తనం ఎరువులు, విద్యు త్ మొదలైన వాటిపై రైతులకు ఇన్పుట్ సబ్సిడీని పెంచాలని, విద్యుత్ ప్రైవేట్ కరణం ఆపాలని , ఇంకా అనేక రకాల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం పై అన్ని కార్మిక సంఘాలు పోరాటం చేసి సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు.

# సివిల్ సప్లై డిఎంపై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు

**-రెండు రోజులుగా ఖాళీ సంచులను దిగుమతి చేసుకోని అధికారులు**
**-సొసైటీలపై భారం పడుతుందని ఆవేదన**



ప్రభాతవార్త/ఖమ్మం : సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌పై గంగదేవిపాడు సొసైటి పాలకవర్గం మంగళవారం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో గంగదేవిపాడు సొసైటికి సివిల్ సప్లై అధికారులు ధాన్యం కొనుగోలు చేసే సమయంలో సొసైటీలకు నిబంధనల ప్రకారం ఖాళీ సంచులు పంపిణీ చేసే సమయంలో నిబంధనలను ఉల్లంఘించారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. సొసైటీల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలకు గన్నీ సంచులు పంపిణీ చేసే ముందు 50 శాతం కొత్తవి, 50 శాతం పాత సంచులు పంపాల్సి ఉండగా గంగదేవిపాడు సొసైటికి 2 లక్షల 65 వేల సంచులు రాగా అందులో కేవలం 48 వేల సంచులు కాగా మిగిలినవి పాతవి, చిరిగిన సంచులు ఇచ్చారని పేర్కొన్నారు. సీజన్ పూర్తవడంతో రెండు వాహనాల్లో దాదాపు 13వేల సంచులు మిగలడంతో ఈ నెల 30వ తేదీన బస్వాపురంలోని గోడౌన్‌కు తరలించగా డిఎం స్వాధీనం చేసుకోకపోగా నిర్లక్ష్యంగా ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము గోదాం నుండి సొసైటికి దిగుమతి చేసుకునేందుకు హమాలీలకు కట్టకు రూ. 10లు చెల్లిస్తుండగా బస్వాపురంలో మాత్రం రూ. 40లు ఇవ్వాల్సి ఉంటుందని, దీనిపై కూడా విచారణ జరపాలని సొసైటి చైర్మన్ తుము వీరభద్రరావు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చేపల బోన్‌లెస్ కట్ విధానంపై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**- చేపల బోన్‌లెస్ కటింగ్ ద్వారా పోషకాహారం, ఆదాయం పెంచుకునే మార్గాలను వివరించిన కలెక్టర్**

కొత్తగూడెం, జూలై 1 – ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఫిష్ వ్యాపారులు, మత్స్యకారులతో కలిసి చేపలను బోన్‌లెస్‌గా (ముళ్ల లేకుండా) తయారు చేసే విధానం పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ విధంగా చేపలను బోన్‌లెస్‌గా తయారు చేయడం ద్వారా వాటి మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ విధానం నేర్చుకోవడం ద్వారా మత్స్యకారులు, ఆదివాసీ సముదాయాలు, చేపలపై ఆధారపడి జీవించే కుటుంబాలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. బోన్‌లెస్



చేప ముక్కలను పిల్లలు, పెద్దలు సులభంగా తినగలిగే విధంగా ఉండటంతో మంచి పోషకాహారం అందించే అవకాశం ఉందని వివరించారు. బోన్‌లెస్ చేప ముక్కల ద్వారా చికెన్ టిక్కా లాంటి రకరకాల వంటకాలు, ఐటమ్స్ తయారు చేసి, చేపలకు కొత్త విలువ చేర్చవచ్చని తెలిపారు. తద్వారా చేపలను తినే ప్రజలకు కొత్త రుచులు అందించడం, ఆదాయాన్ని పెంచు కోవడం సాధ్యమవుతుందన్నారు. అలాగే, చేపల తలలు మరియు మిగిలిన భాగాలతో పోషక విలువ గల రుచికరమైన సూప్ తయారు చేసి జిల్లావాసులకు అందించడం ద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ సంపాదించుకోవచ్చునని, అలాగే మిగిలిన వ్యర్థాలను ఎరువుగా వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ ప్రయత్నం ద్వారా మత్స్యకారులు, ఫిష్ వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని, ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు ఆదాయ మార్గాలను కూడా విస్తరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విధానాన్ని ప్రోత్సహించి మరిన్ని కుటుంబాలు లబ్ధిపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.





# విత్తనాల కొనుగోలులో.. అన్నదాతలు జర జాగ్రత్త



కరకగూడెం, ప్రభాత వార్త: వానలు కురుస్తుండడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఒకటే ఆశ పంట దిగుబడి బాగా ఉండాలనుకుంటారు. దీనికి గాను రైతులు జర జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారులు, నిపుణులు సూచిస్తున్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే, తేరుకోలేని నష్టాన్ని చావు చూడవలసి వస్తుందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. ఏది మంచిదో, ఏది నకిలీదో అర్థం కాని విధంగా విత్తనాల ప్యాకెట్స్ ఉంటున్నాయని పేర్కొంటున్నారు. విత్తనాల బెడద రైతులకు సవాల్ గా మారింది. కొందరు కేటుగాళ్ల కారణంగా ఆరుగాలం శ్రమించి అరక దున్ని విత్తనాలు వేసిన అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని వ్యవసాయాధికారులు చూపిస్తున్నారు. అంతేకాదు అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను ఆచరించినప్పుడే, సాగులో సంపూర్ణ విజయం సాధ్యమవుతుంది. అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడులు సొంతం చేసుకోవచ్చు. వానాకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు అప్రమత్తంగా ఉండి, సాగు మొదలు పెట్టాలి. ఏదో ఒక విత్తనాలు కొని, ఇచ్చి వచ్చి దుక్కిలో వేసుకుంటే, అవి మొలకలు రాక, అదును దాటిపోయి ఆ ఏడాది వ్యవసాయమే ప్రశ్నార్థకం కావచ్చు. అందుకే అన్నదాతలు వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు.

**- మాయ, మాటలు(ఆఫర్లు) నమ్మొద్దు.**

వర్షాలు కురిస్తే చాలు రైతులలో హడావుడి మొదలవుతుంది. రోహిణి కార్తిలో విత్తనాల కోసం రైతులు విత్తన డీలర్ల దుకాణాల వద్దకు పరుగులు పెడతారు. పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. ఫోటోలు చూపించి, ఆఫర్ల ఆశ చూపి వివిధ పట్టణాలకు కంపెనీవారు రైతులను తీసుకుపోవడం, గ్రామాల్లో తిరుగుతూ, విత్తన ప్యాకెట్లు బుక్ చేసుకోవడం చేస్తుంటారు. వాటికి దూరంగా ఉండటం మంచిదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

**- రైతన్నలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.**

గ్రామంలో కానీ, మండలంలో కానీ ప్రభుత్వ అనుమతులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి. రైతులు కొనే విత్తనాలకు సంబంధించిన రసీదు(బిల్లు)ను దుకాణదారు నుంచి తప్పనిసరిగా తీసుకొని భద్రపరుచుకోవాలి. పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం అయిపోయే వరకు బిల్లు రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలి. తీసుకున్న బిల్లు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, ధర ఉండాలి. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన (గడువు)తేదీలు సరిగా ఉన్నాయా లేవో సరిచూసుకోవాలి. విత్తన సంచులు చిరిగినా, రంధ్రాలు ఉన్న, తడిసినా కొనుగోలు చేయొద్దు. విత్తన ప్యాకెట్లు నిల్వ ఉంచినప్పుడు తేమశాతం చూసుకోవాలి. బిల్లులపై దుకాణం ముద్ర ఉండేలా చూడాలి.

**- సమాచారం ఇవ్వండి.**

గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీకు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలి. పక్క జిల్లా, రాష్ట్రాల నుండి తీసుకొచ్చి, ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మినచో సమాచారం ఇవ్వాలి. తొందరపడి లైసెన్స్ డీలర్ దగ్గర కాకుండా, ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించిన కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 1 – ప్రభాతవార్త:




ఇంటర్మీడియట్ బోర్డు, తెలంగాణ వారిచే ప్రభుత్వ జూనియర్ కాలేజీ కొత్తగూ డెంకు మంజూరైన రూ.58 లక్షల మైనర్ రిపేర్స్ ఫండ్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కాలేజీని సందర్శించి మంజూరైన ఫండ్‌ను కళాశాలలో అత్యవసరంగా చేయాల్సిన మరమ్మతు పనులను పరిశీలించారు. అందులో సైన్స్ ప్రాక్టికల్ ల్యాబ్స్ రెనవేషన్, కంప్యూటర్ ల్యాబ్‌కు సామాగ్రి, ఎలక్ట్రికల్ ల్యాబ్ సామాగ్రి, ఆలుర, బాలికల టాయిలెట్స్, మైనర్ రిపేర్ వర్క్స్ తదితర గదుల్లో ఎలక్ట్రిషన్ వర్క్స్, వాటర్ పైప్‌లైన్ వర్క్స్, తరగతి గదుల తలుపులు, కిటికీల మరమ్మతులు, సీలింగ్ ఫ్యాన్స్ తదితర మైనర్ రిపేర్ వర్క్స్‌ని తనిఖీ చేసి



పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, డీఈ నాగేందర్‌లు ఈ మైనర్ రిపేర్స్ మరమ్మతుల ఎస్టిమేషన్‌ను వెంటనే అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఇంచార్జి ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, చుంచుపల్లి హైస్కూల్ హెచ్ఎం సబితా సంధ్యారాణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, డీఈ నాగేందర్‌లు పాల్గొన్నారు.

# ఇంద్రజాలికుడు బీ.వీ.పట్టాభిరామం మృతిపట్ల దిగ్భ్రాంతి



ప్రభాతవార్త/ఖమ్మం : ప్రముఖ ఇంద్రజాలికుడు, హిప్నాటిస్టు డా. భావరాజు వెంకటపట్టాభిరామం మృతిపట్ల వికాస వేదిక సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఖమ్మం కార్యవర్గ సభ్యులు, కవులు, కళాకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... ఎం.ఏ సైకాలజీ చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులలో, ఎన్నో కుటుంబాలలో మానసిక రుగ్మతలు రూపు మాపి, హిప్నాటిజం, మ్యాజిక్ ఎన్నో వేదికలపై వేల ప్రదర్శలను చేసిన ఘటన పట్టాభిరామంకు దక్కుతుందని కొనియాడారు. అబ్రకదబ్ర అంటూ వేదికపై ముఖ్యమంత్రుల దగ్గరనుండి... చిన్నారి పాపలను సైతం తన ఇంద్రజాల ప్రదర్శనలతో ఆకట్టుకునే వారని, చలన చిత్ర దర్శకులు జంధ్యాల చిత్రమైన రెండు రెళ్ళు ఆరు చిత్రంలో హిప్నాటిస్ట్ పాత్రలో నటించడం విశేషమని అన్నారు. 1992 నుండి 2004 వరకూ ఆయన ఖమ్మం లో వర్తక సంఘం, కిరాణా జాగిరి మర్చంట్ హాల్ లో కొన్ని ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. దిగ్భ్రాంతి తెలిపిన వారిలో వికాస వేదిక అధ్యక్షులు బుక్కా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, వికాస వేదిక గౌరవ అధ్యక్షుడు సాధనాల వేంకట స్వామి నాయుడు, అధికార ప్రతినిధి కొత్తపల్లి కృష్ణారావు, జయవాసు, కొంపల్లి రామయ్య, మందుల వీరభద్రం, గాజుల భారతి మొదలగు కవులు, కళా కారులు ఉన్నారు.

# ధర్తీ అభజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌పై అగాహన సదస్సు

కొత్తగూడెం, జూలై 1 – ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు జిల్లాలోని 97 పంచాయతీలు 130 గిరిజన గ్రామాలలో ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ధర్తి ఆభజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ జన సురక్ష పథకంపై జిల్లా అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో విద్యాచందన అన్నారు. ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆమె మాట్లాడుతూ... ఇందులో భాగంగా గ్రామ పరిధిలో వంద శాతం సభ్యులు 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వయస్సున్న వారిని తప్పనిసరిగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన కింద నమోదు చేసనే కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు గిరిజన గ్రామాల్లో తప్పనిసరిగా గ్రామసభలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రధాన బ్యాంకులు ఎస్‌బీఐ, యూబీఐ, టీజీబీ పరిధిలోని కమిటీ సర్వీస్ ప్రొవైడర్స్, ఫైనాన్షియల్ లిటరసీ కో ఆర్డినేటర్స్ వీరందరూ హాజరుకావడం జరిగింది. వీరికి ఓరియెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. గ్రామసభల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి కూడా వివరించారు. ప్రతీ బ్యాంకు ప్రిన్సిపల్ బ్యాంకు నుంచి ఎస్‌బీఐ, యూబీఐ, టీజీబీ నుంచి కమిటీ సర్వీస్ ప్రొవైడర్స్, ఫైనాన్షి కో ఆర్డినేటర్స్, మండలాల నుంచి సెర్ప్ సంస్థ ఏపీఎంలు, సీసీలు హాజరయ్యారు.

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
-వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి
-జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జూలై 01, ప్రభాత వార్త :**

ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చని, అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు. మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని, అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృథా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయంలో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పిస్తారని అన్నారు. రోగుల పట్ల మరింత మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మ ద్దతు అందిస్తామని, ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తపించేవారని, ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచుతూ సిజెరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నారు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, సెక్రటరీ జగదీష్, డాక్టర్ లు డాక్టర్ బి. శ్రీనివాస్ రావు, చందు నాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు శ్రీరామారావు, మోతియా, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, సంబంధిత పిహెచ్సి, యూపీఎస్సీ వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## బ్లడ్ బ్యాంక్ ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ

**ఖమ్మం జూలై 1 ప్రభాత వార్త:**

ఖమ్మం పట్టణంలోని ఖి డాక్టర్స్ వాలంటరి బ్లడ్ సెంటర్ ఖి ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ పరిశీలించారు. ప్రోటోకాల్స్ ప్రకారం వసతులు, రక్తసేకరణ, రక్తం నిల్వ, రక్తదాతల రెస్ట్ రూం, రిసెప్షన్ తదితర అంశాలను పరిశీలించారు. మోలిక వసతులు పరిశుభ్రత : భవనం పరిశుభ్రంగా సక్రమంగా వెలుతురు కలిగి ఉందా రక్త సేకరణ, పరీక్షలు, నిల్వ దాత విశ్రాంతి ప్రాంతాలు వేరుగా ఉన్నాయా చేతులు కడగడానికి, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ సరిగ్గానే వుందా డ్రగ్ కంట్రోల్ అధికారి జారీ చేసిన లైసెన్స్ (ఫారమ్ 28సి లేదా 28ఐ) ఉందా? లైసెన్స్ అందరుకి కనిపించే విధంగా పెట్టారా లేదా అనేక అంశాలను సంబంధిత నిర్వాహకులను అడిగారు. దాత నమోదులు, అంగీకార పత్రాలు, రక్త సేకరణ, పరీక్ష, నిల్వ జారీ వివరాలు, దుష్ప్రభావ నివేదికలు జాగ్రత్తగా నిర్వహిస్తున్నారా లేదా అనే అవసరలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో జి. సాంబశివరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ వున్నారు.



## గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**


జూలై రెండవ వారంలో ఖమ్మంలో జరిగే గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్ శ్రేణుల ను కోరారు సంజీవరెడ్డి భవన్లో మంగళవారం నాడు జరిగిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ ను గ్రామీణ ప్రాంతం నుండి బలోపేతం చేయడంలో భాగంగా ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఇందులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా మేలు చేస్తున్నది, గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఏ విధంగా మోసం చేసినది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రైతులకు ఏం చేయాలి, పంట మార్పిడి విధానం, రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయంత్రీకరణ, జిల్లాలో పామాయిల్ సాగు పెంపుదల, కల్తీ విత్తనాలు ఎరువులు మొదలైన ఇంకా అనేక రకాల రైతు సంబంధించిన వ్యవహారాలపై అవగాహన కల్పిస్తారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మాత్యులు శ్రీమల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొంటారు కావున జిల్లాలోని అన్ని గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తప్పకుండా పాల్గొనాలని కోరారు ఇంకా ఈ విలేఖరుల సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సి రెడ్డి మూడుముంతల గంగరాజు యాదవ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## వైద్యులకు వందనం

### త్రివేణి పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

**ఖమ్మం జూన్ 1, ప్రభాత వార్త:**



నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. బిదన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాబిశెట్టి హాస్పిటల్ కి చెందిన డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, సాయిరాం హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల, గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ ని త్రివేణి యాజమాన్యం విద్యార్థులు కలసి స్వీట్స్ ఇచ్చి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియచేసారు. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మనకి ఏదైనా సమస్య వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్తాం.. ప్రతి ప్రొఫెషన్‌కి ఓ టైమ్ అంటూ ఉంటుంది. కానీ, కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. మనకి ఆరోగ్య సమస్యలు ఎప్పుడు ఎదురైతే అప్పుడు వెళ్తాం. అలాంటప్పుడు డాక్టర్స్ ప్రాణాలు కాపాడతారు. నిజానికి అంత కంటే ఎక్కువే చేస్తారు. వాళ్ళు పేషెంట్ మానసికస్థితిని బట్టి వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మానవ జీవితం అనేకమైన అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని సతమతమవుతున్నప్పుడు ఆ శారీరక రుగ్మతలను తగ్గించి మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులకు మనమందరం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఆకాంక్షించారు , ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మేయర్ స్థానమే లక్ష్యంగా బీసీలు సిద్ధం కావాలి

### మున్నూరు కాపులు సమయత్వం అవ్వండి
### మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నేత ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం జూలై 1, ప్రభాత వార్త:**

రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానమే లక్షయం గా మున్నూరు కాపులు మిగతా బీసీ కులాల ను కలుపుకొని ముందుకు సాగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. సంఘం 33వ డివిజన్ ఆత్మీయ సమావేశం స్థానికం గా జరిగింది. ఈ కార్యక్రమం లో కృష్ణ అతిథి గా పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు మిగతా బీసీ కులాల ను కలుపుకొని ఐక్యం గా ముందుకు సాగాలన్నారు. రాజకీయ పార్టీ లు మున్నూరు కాపులతో పాటు బీసీ కులాల వారికి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు. వారికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం డివిజన్ నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నూతన అద్యక్ష కార్యదర్శులు గా మార్తా నరసింహా రావు, అల్లం వీరభద్ర ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు గీత వెంకన్న, కొత్తా సీతారాములు, తాళ్లూరి హనుమంతరావు, తోట వీరభద్రం, కస్తూరి లక్ష్మీ నారాయణ, జంగిలి రమణ, గుండెపునేని కమలాకర్, అల్లం శ్రీను, యర్రా అప్పారావు, మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు..



## మహోన్నతమైనది వైద్యవృత్తి

**- మణుగూరు తహశీల్దార్ నరేష్, సీఐ నాగబాబు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01 ః**

వైద్య వృత్తి ఎంతో మహోన్నతమైందని మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, సీఐ పాటి నాగబాబులు అన్నారు. మంగళవారం మణుగూరు పట్టణంలోని వేణురెస్టారెంట్ ఫంక్షన్‌హాలులో మేముసైతం మిత్రమండలి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ డాక్టర్స్ డే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. డాక్టర్స్ కనిపించే దేవుళ్లని ప్రాణాలు కాపాడేందుకు అహర్నిషలు శ్రమిస్తారని అన్నారు. అనంతరం డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ శశిధర్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సునీల్, డాక్టర్ మార్తి సాయిమోహన్‌యాదవ్, డాక్టర్ గౌరీప్రసాద్, డాక్టర్ సంజీవరావు, డాక్టర్ బుడగం రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై డీటీ శివకుమార్, డీటీ రామారావు, ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు దోసపాటి నాగేశ్వరరావు, మార్తి శ్రీనివాసరావు, రంగా శ్రీనివాసరావు, బేతంచర్ల వెంకటేశ్వరరావు, తోట అరవింద్, మంగి మల్లిఖార్జున్, రమణ, ప్రదీప్, జగన్మోహన్, రామారావు, సురేష్, వాసు, సైదులు, భరత్, బాలయ్య, లెనిన్, పూజారి చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకంకావాలి

**- ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ**

**- సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**




**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 1 ః**

సీపీఎం శ్రేణులు ప్రజలతో మమేకం కావాలని ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు సీపీఎం కార్యాలయంలో మండలస్థాయి శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మతోన్మాద కార్పోరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ ఉంటుందన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుచేసేదాకా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశాల రాములు, దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, మడి నర్సింహారావు, బొల్లం రాజు, పద్మ, గౌరి, నాగేశ్వరరావు, రాజు, భీమయ్య, నాగమ్మ, నిర్మల, సారిక, రమాదేవి, నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వర్షాకాలంలో వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 1 ః**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు విలేకరులతో మాట్లాడారు. వర్షాకాలంలో వాతావరణం తేమతో నిండిపోయి బ్యాక్టీరియా, వైరస్ సులభంగా పెరిగే అవకాశముంటుందని, వ్యాధులు రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వైరల్‌ఫీవర్స్ టైఫాయిడ్, మలేరియా, డయేరియా, డెంగ్యూ, ఫ్లూ వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం రెండురోజుల కంటే ఎక్కువగా ఉంటే తప్పనిసరిగా దగ్గరలోని ఆస్పత్రిలో వైద్యసేవలు చేయించుకోవాలన్నారు. ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా పిచ్చిమొక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రధానంగా వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ వైద్యులకు ఘనసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 1 ః**



మణుగూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మంగళవారం డాక్టర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరుకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని వైద్యులు సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ మంజేకర్, ఆర్ఎంవోలు డాక్టర్ సాయిమోహన్‌యాదవ్, డాక్టర్ ఎం.గౌరీప్రసాద్, వైద్యులు శ్రీదేవి, ప్రేమ్‌రెడ్డి, పద్మ, పావని, ప్రసాద్, నిఖిల్, కృష్ణశ్రీ, స్వాతిలను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వలసాల వెంకటరామారావు, సిద్దెల తిరుమలరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పునః ప్రారంభమైన పాఠశాల

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**పినపాక ప్రభాతవార్త జూలై 1:**

మండల పరిధిలోని బొమ్మరాజు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ కొమరం నాగయ్య పునః ప్రారంభించారు. సుమారు 15 ఏళ్ల క్రితం నుంచి విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను అధికారులు మూసి వేయడం జరిగింది. రెండు ఉపాధ్యాయ పోస్టులు వేరే చోటకి బదిలీ చేశారు. ఇటీవల కాలంలో గ్రామంలో ప్రాథమిక స్థాయి బడి ఈడు పిల్లల సంఖ్య పెరగడంతో గత రెండు మూడు ఏళ్లుగా గ్రామస్తులు తమ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని పలు ప్రయత్నాలు చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో గ్రామంలో పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళల ప్రయత్నాన్ని అభినందించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడమే కాక ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తోందన్నారు. అనవసరంగా డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపవద్దని సూచించారు. గ్రామంలో ఎవ్వరైనా ప్రైవేట్ పాఠశాలకి వెళుతుంటే వారిని సైతం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి శ్రమదానంతో పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు రామిరెడ్డి, నరసింహారావు, సతీష్, శ్రీకాంత్, వీరభద్రం, మాజీ సర్పంచ్ మహేష్, సిఆర్పి గిరిబాబు, సీసీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని తాసిల్దార్‌గా కరుణాకర్ రెడ్డి

**చింతకాని ప్రభాతవార్త జూలై 1:**



చింతకాని తాసిల్దార్ గా టీ కరుణాకర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు గతం లో ఇక్కడ పనిచేసినటువంటి కూరపాటి అనంతరాజు రిటైర్డ్ కావడం తో ఖాళీగా ఉన్నటువంటి చింతకానీ తాసిల్దార్ బాధ్యత టీ కరుణాకర్ రెడ్డి చేపట్టారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌కు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01 ః**

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు, డాక్టర్ సునీల్, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ శశిధర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మీరాహుస్సేన్, సెక్రెటరీ ఎం.శ్రీనివాసరావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, కముజు చంద్రమోహన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్యులకు ఘనసన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 1 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్‌డే కార్యక్రమంలో భాగంగా సింగరేణి వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, ఇమ్రాన్, కటారి ప్రసాద్, వినయ్‌కుమార్, జ్యోతి, వెంకటేష్, వినోద్‌కుమార్, మహేష్, పద్మావతి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 1 ః**

మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు, డాక్టర్ సునీల్, డాక్టర్ పావనిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, నరసింహారావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు సంఘటితంగా ఉద్యమాలు నిర్వహిస్తాం

- కేంద్ర ప్రభుత్వం లంబాడి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి
- జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్ డిమాండ్
- ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రి పంపిణీ

కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:





లంబాడీల సమస్యల సా ధన కోసం నిరంతర ఉద్యమా లు నిర్వహిస్తామని కేంద్ర ప్రభు త్వం తక్షణమే లంబాడి భాష ను 8వ,షెడ్యూల్లో చేర్చాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షు లు బోడ మంగ్యాజీ నాయక్ డిమాండ్ చేశారు.మంగళవా రం కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో ఎల్ హెచ్ పి ఎస్ 29వ,ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆ సంఘం జెండాను మంగ్యాజీ నాయక్ ఎగరవేశారు.ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అ నంతరం గోవింద్రాల హైస్కూల్, గోవింద్రాల,మంగళితండా ప్రా థమిక పాఠశాలల విద్యార్థుల కు నోటు బుక్స్, పెన్నులు,ఇత ర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో మంగ్యాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి అన్ని రంగా ల్లో ప్రభుత్వం రిజర్వేషన్లు క ల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యు వ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విధా నానికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు.నిరు ద్యోగ గిరిజన యువతీ యువ కులకు తక్షణమే ఉపాధి కల్పిం చాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాల అధ్యక్షులు భూక్యా రమేష్ నాయక్, మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, ఇల్లం దు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, ఎల్ హెచ్ పి ఎస్ డివిజన్ మండల నాయకులు బాధావత్ శ్రీను నాయక్, లాకావత్ రామదాసు నాయక్, హట్కర్ రాంబాబు, భూక్యా రమేష్, లాకావత్ కిషన్, టి బాలాజీ ,ఏ.రాము, రవిచంద్ర చౌహన్, బాదావత్ అనిత, శివలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో భారీ వర్షం

- 42.4 మి.మీ వర్షపాతం నమోదు
- వేప చెట్టు పడి ఇల్లు ధ్వంసం
- ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు వేడుకలు
- రోడ్డుపై విరిగిపడిన చెట్లు, అవస్థలు పడిన వాహనదారులు



కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో సో మవారం రాత్రి నుండి మంగళ వారం వరకు భారీ వర్షం కురి సింది.బలమైన ఈదురుగాలు లతో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది.42.4 మి. మీ.వర్షపాతం నమోదయింది. వర్షానికి ముచ్చర్ల గ్రామంలో పొన్నెకంటి సత్యనారాయణ నివాస గృహంపై వేప చెట్టు విరిగిపడటంతో ధ్వంసం అ యింది.వస్తు సామాగ్రి కూడా ధ్వంసం కావడంతో నష్టం వాటి ల్లింది.తృటిలో పెను ప్రమాదం తప్పింది.ప్రభుత్వం నష్టపరిహా రం చెల్లించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.కాగా ముచ్చర్ల ఏన్కూరు ప్రధాన రహదారిలో ఈదురు గాలులకు చెట్లు విరిగి పడటంతో వాహనదారులు నా నావస్థలు పడ్డారు.ఈ వర్షం రై తులు తొలకరిలో సాగుచేసిన ఖరీఫ్ పంటలకు ఎంతగానో ప్ర యోజనం చేకూర్చడంతో రైతు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తిన పత్తి విత్తనాలు మొలకె త్తుతాయని,వరి నారుమడుల కు,కరివేద వరి సాగుకు జీవం పోయడంతో రైతులు,వ్యవసా య కూలీలు ఆనందాన్ని వ్య క్తం చేశారు.

# జూన్ 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలంలోని శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సర్వ సభ్యుల సమావేశం మంగళవారం చాట్ల శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి అప్పారి రాము మాట్లాడుతూ... జూన్ 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి సభ్యుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కార్మికులకు రావాల్సిన రాయితీలు అన్నిటిని ప్రభుత్వ అందజేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న లేబర్ ఇన్సూరెన్స్ క్లైమ్ లను త్వరగా పూర్తి చేయాలని, ప్రతీ కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని, అర్హుడైన పతి కార్మికుడికి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో కమిటీ నెంబర్ తాళాబత్తుల అనిల్ కుమార్, అనుగోజు శ్రీను, కడకుదురు హరిబాబు, పూస ఆదినారాయణ, శివకుమార్, తోట నరసింహారావు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన పశువుల షెడ్డు, ఆవు మృతి

- రూ.3.50 లక్షల నష్టం
- ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలి
- బాధిత రైతు కోయ రామయ్య విజ్ఞప్తి



కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:

బలమైన ఈదు రుగాలులతో కూడిన భారీ వర్షానికి చెట్టు విరిగి పశువుల షెడ్డు పై పడటంతో షెడ్డు పూర్తిగా ధ్వం సం అయిన సంఘటన కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది.అందుకు సం బంధించిన వివరములు ఇలా ఉన్నాయి.కోయ రామయ్య పశువుల షెడ్డు పై భారీ వృక్షం విరిగిప డటంతో షెడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.దీంతో సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లింది.షె డ్డులో ఉన్న ఆవు మృతి చెందగా మరో ఆవు గా యపడింది.దీంతో సుమారు 50 వేల మేర నష్టం వాటిల్లింది.మృతి చెందిన ఆవుకు ముచ్చర్ల పశు వైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ మంగళవారం పం చినామా నిర్వహించారు.భారీ వర్షానికి పశువుల షెడ్డు కూలిపోవడం,ఆవు చనిపోవడం,మరో ఆవు గాయపడటం వలన కలిగిన నష్టం వివరా లు పేర్కొంటూ బాధిత రైతు రామయ్య స్థానిక తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,పంచాయతీ కార్యద ర్శి రామ్ లాల్ లకు విన్నవించారు.ప్రభుత్వ పరం గా నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని రైతు రామయ్య కోరుతున్నారు.

# బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచంద్ర రావును కలిసి అభినందించిన భట్టు నాగేశ్వరరావు



కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన రామ చందర్ రావు ను భారత ప్రభు త్వ టెలి కమ్యూనికేషన్ హైద రాబాద్ అడ్వైజరీ కమిటీ స భ్యులు,గిరిజన మోర్చా తెలం గాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మంగళవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు.పుష్పగు చ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.వేద ఫంక్షన్ హాల్ మన్నెగూడ లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస రెడ్డి,మేడ్చల్ రూరల్ జిల్లా ఇన్చార్జి మురళీధర్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ కళ్యాణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ నాయక్,గిరి జన మోర్చా జిల్లా ప్రధాన కా ర్యదర్శి మాలోత్ వెంకటేష్ నా యక్,వివిధ గ్రామ,జిల్లా,రాష్ట్ర నాయకులతో కలిసి రామచం ద్ర రావు పదవి ప్రమాణ స్వీకా రంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఏబీవీపీ, బీజేవైఎం లో తొలినాళ్ల నుండి ఎమ్మెల్సీ గా , శాసనమండలిలో ఫ్లోర్ లీడర్ గా,ఆల్ ఇండియా బార్ కౌన్సి ల్ సభ్యునిగా సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిలో సేవలం దించిన రామచంద్ర రావు సేవ లను గుర్తించి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీక రించే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ,జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా,కేంద్ర సం ఘటనల మంత్రి చంద్రశేఖరన్, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి సునీల్ బన్సల్ లకు సహకరిం చిన తెలంగాణ రాష్ట్ర నాయ కులకు కృతజ్ఞతలు తెలియజే శారు.రానున్న సమస్త గత ఎ న్నికలలో సార్వత్రిక ఎన్నికల లో రాష్ట్ర సీనియర్ నాయకు లు కలిసికట్టుగా పనిచేస్తూ తెలంగాణ గడ్డపైన కాషాయపు జెండా ఎగరవేసి డబల్ ఇంజన్ సర్కారును ఏర్పాటు చేసుకొని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అ భివృద్ధి చేసుకునే దిశగా కృషి చేయాలని కోరారు.

# బిక్య తండాలో ఘనంగా దాటుడు పండుగ వేడుకలు

కారేపల్లి జూలై 1 ప్రభాతవార్త :





సింగరేణి మండలం బిక్య తండా గ్రామంలో మంగళవారం గిరిజనుల దాటుడు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు గిరిజనుల సాంప్రదాయానికి అనుగుణంగా ఈ పండు గజరుపుకున్నారుఅలంకరించి, దైవంగా కొలుస్తారు. ఏడుగురు దేవతలు మేరమ్మ, తుల్జా, సీల్లా, మంత్రాల్, ద్వాల్అ ంగల్, కంకాళి, హింగ్ల, మాతలను పూజిస్తారు. నైవేద్యంగా బియ్యంలో బెల్లం వేసి ఉడికించి పాయం చేస్తారు. జొన్నలు. మొక్క జొన్నలతో గుగ్గిళ్లు తయారు చేసి వాటిలో యాట రక్తంను కలుపుతారు, యాట పేగులను వేలాడ కట్టి వాటి కింది నుంచి పశువులను పంపుతూ కోడిని కోసి పశువుల పై నుంచి విసిరి వేయడం ద్వారా పశువులు సురక్షితంగా ఉంటాయానేది గిరిజనుల నమ్మకం.భవాని ప్రతిమల ఎదురుగా కొద్దిదూరంలో లుంకడ్యా పేరు మీద రాయితో చేసిన ప్రతిమను భవానీల వైపు చూసే విధంగా ఉంచారు. లుంకడ్యా ప్రతిమ మీదపడ్డ నీరు గుంతలో పడేలా గుంతను తీసి ఉంచారు. ఇలా పండుగ సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగాఅజ్మీర వీరన్న నాయక్ మాట్లాడుతూ సీట్ల భవాని అమ్మవారికి మొక్కుతూ వర్షాలు ఎక్కువ కురవాలని పంటలు సమృద్ధిగా పండే రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటామన్నారు. దానిలో భాగంగానే మేము కూడా బిక్య తండ గ్రామంలో ప్రతి సంవత్సరం యొక్క పండగని ఎంతో సంతోషంగా జరుపుకుంటామన్నారు. బంధువులు స్నేహితులు ప్రతి ఒక్కరిని ఆహ్వానించి వారికి ఆతిథ్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,అజ్మీరా బిచ్చ నాయక్,మాజీ సర్పంచ్ అజ్మీరా అరుణ,, నందియా నాయక్, లింగ నాయక్, లక్కు నాయక్,మోహన్ నాయక్, శంకర్ నాయక్,రాంకీ నాయక్,రామల నాయక్ హరి నాయక్, రాజేష్ నాయక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహిత్య గ్రంధ సూచిలో ప్రభాకరాచార్యుల రచనలకు స్థానం

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 1 ప్రభాతవార్త:**



తెలంగాణా సాహిత్య అకాడమి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన తెలంగాణా సాహిత్య గ్రంధ సూచిలో అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ సాహితీవేత్త సినారె అవార్డు గ్రహీత, తెలంగాణా ఉత్తమ సాహితీవేత్త పురస్కార గ్రహీత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు వ్రాసిన గ్రంధాలకు స్థానం లభించింది. ప్రభాకరాచార్యులు వ్రాసిన శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబాసప్తశతి, రాతిపూలవనం, స్వచ్ఛతెవజయతే, బాపూజి, నిజానికి, అద్దం తిరిగిన ఆదర్శాలు వంటి గ్రంధాల వివరాలను పొందుపర్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ అధ్యాపకులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు పర్యవేక్షణలో అటెటం దత్తయ్య సంపాదకత్వంలో ఈ గ్రంధ సూచి వెలువడిరది. ఈమేరకు సోమవారం హైదరాబాద్ లో తెలంగాణా సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి నుండి ఈగ్రంధాన్ని ప్రభాకరాచార్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా బాలాచారి మాట్లాడుతూ ప్రభాకరాచార్యులు రచనలు సమాజాన్ని ఆలోచింపచేసేవిగా ఉంటాయని గ్రంధసూచిలో వీటి వివరాలు పొందుపర్చటం అభినందనీయమని అన్నారు.

# డాక్టర్సడే సందర్భంగా వైద్యులకు ఘనసన్మానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**







లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయు ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్ డే దినోత్సవ వేడుకలు మంగళవారం భద్రాచలం శివారు ప్రాంతమైన ఎటపాకలోని నక్కా వెంకన్న తోటగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, డా.ఎస్.ఎల్.కాంతారావు, పాకాల దుర్గాప్రసాద్, భూక్యా భాల్య, యేగి సూర్యనారాయణలు పాల్గొని మాట్లాడుతూ ..అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని కొనియాడారు.వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులందరికి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయు అధ్యక్షుడు నక్కా వెంకన్న యాదవ్, కార్యదర్శి బానోత్ రామునాయక్, కోశాధికారి కోనాల జయరాజులు కలిసి వైద్యులు డా.ఎం.వీ.కోటిరెడ్డి, డా.పి.పుల్లయ్య, డా.ముదిగొండ రామకృష్ణ, డా.కే.రవికుమార్, డా.జీ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్, డా.కందుల వెంకట్, డా.ఏ.రమేష్‌చంద్ర, డా.బీ.దేవరాజు, డా.ఎం.నరసింహారెడ్డి, డా.ఈటె ఉదయ్, డా.అజిత్‌రెడ్డి, డా.హేమంత్ కాకర్ల తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురిచేటి శ్రీనివాస్, బానోత్ లక్ష్మణ్, పాతులూరి సత్యనారాయణ, సీతారాములు, పట్టణ ప్రముఖులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన లైన్స్ క్లబ్..

**సత్తుపల్లి జూలై 1 ప్రభాతవార్త :**



డాక్టర్స్ డే సందర్భంగా సత్తుపల్లిఎమ్మెల్యే నివాసంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ర్లను మంగళవారంఘనంగా శాలువాతో సన్మానించారు. అలాగే టీపీసీసీ జనరల్ సెక్రటరీ పదవి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను కాంగ్రెస్ నాయుకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆప్ సత్తుపల్లి అధ్యక్షులు పెనుకొండ రమేష్, క్లబ్బు బాధ్యులు మందపాటి ప్రభాకర్ రెడ్డి,వెల్ది జగన్మోహన్రావు, క్లబ్ సభ్యులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయుకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

**నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న , మైసా శంకర్, గుండా బ్రహ్మం లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, చిట్టెంశెట్టి వెంకటేష్, కైలాసపు వెంకటేష్, గుడిపాటి ముక్కంటి, కోమరబోయిన సీత, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వరి గింజలను విత్తన శుద్ధి చేయాలి..

## - రైతు నేస్తం ద్వారా అన్నదాతలకు అవగాహన..

**చింతకాని ప్రభాతవార్త జూలై 1 :**



వరి పంట వేసే రైతులు వరిగింజలను విత్తన శుద్ధి చేసి చల్లుకోవటం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని మదిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలోరైతు నేస్తం ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ రైతులు నానో యూరియా వాడటం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అన్నారు అంతేకాకుండా ఖరీపు సీజన్లో వరి పంటను వేసే రైతన్నలు వరి గింజలను విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల అనేక మేలులు పొందవచ్చు అన్నారు అంతేకాకుండా ఆయిల్ ఫామ్ పంట గురించి దానివల్ల కలుగు లాభాలు వివరించడం జరిగింది అనంతరం రైతులకు విత్తన శుద్ధిని ఎలా చేయాలో నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస విస్తరణ అధికారులు కళ్యాణి కార్తీక్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# అశ్వారావుపేట వార్త

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్సడే వేడుక

**దమ్మపేట, జ్యూలై 1 ప్రభాతవార్త:**



దమ్మపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు మణిదీప్, తేజ రాణి లను వాసవి క్లబ్ గ్రేటర్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైనదని కరోన లాంటి క్లిష్ట సమయాల్లో కూడా పగలు రాత్రి అనే తేడా లేకుండా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడిన డాక్టర్లు నిజమైన యోధులని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, ధారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కక్కిరాల రమేష్, సంఘ సభ్యులు పసుమర్తి మురళి, దొడ్డ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

**దమ్మపేట, జ్యూలై 1 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలో సోమవారం మండల పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులను నిర్వహించారు. దొడ్డా లక్ష్మినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె పుల్లయ్య ప్రారంభించి మాట్లాడారు. పాలకవర్గాలు అధికారంలోకి రావడానికి అమలు గాని హామీలు ఇచ్చి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తప్ప ప్రజల ప్రయోజనాలు విస్మరించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతం లో బూర్జువా పాలకులు విధానాల వలన అన్ని రంగాలు సంక్షోభంలో చిక్కుకున్నాయని ప్రజల కొనుగోలు శక్తి దారుణంగా రోజురోజుకు పడిపోతుందని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో నైనా మత ప్రాతిపదికపై పరిపాలన చేసిన ప్రభుత్వం ఏది మనుగడలో లేదని, ప్రజా సమస్యలు పరిష్కరించే విధానం ఆ పాలక పార్టీలు లేనప్పుడు బుర్జవ పాలకులకు దేశ సంపదను దోచి పెట్టేందుకు ప్రజా సమస్యలను పక్కదారు పట్టించేందుకు మతకోణం ఆ పాలక పార్టీ ఎంచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీనివాసరావు, మోరంపూడి శ్రీనివాసరావు, శోభన్ బాబు, పిల్లి నాయుడు, కేశవరావు, అప్పారావు, కోరం గోపిరాజు, మడకం వెంకటేష్, తంగెళ్ళమూడి రమేష్, మురహరి రఘు, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ కార్మికులకు రెయిన్ కోట్స్, ఆప్రాన్ అందజేత



**వైరా, జులై 01, ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం కమీషనర్ చింతా వేణు 100 మంది మున్సిపాల్ పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిషన్ సిబ్బందికి రెయిన్ కోట్స్, ఆప్రాన్ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు రెయిన్ కోట్స్ వర్షాకాలంలో చలి కాలంలో సిబ్బందికి రక్షణగా ఉంటుందని ప్రభుత్వం అందించడం జరిగిందని ఆయన అన్నారు. మెయిన్ రోడ్స్ ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు రేడియం స్టిక్కర్ ఉన్న ఆప్రాన్ ధరించి విధులు నిర్వర్తించాలని లేకపోతే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వెంకట్రామారావు, నంద్రు నాగరాజు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటాం

**- వైరా ఎస్సై రామారావు**



**వైరా, జులై 01, ప్రభాతవార్త:**
రోడ్లపై నడిపే ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పి. రామారావు అన్నారు. మంగళవారం ఎస్సై రామారావు మాట్లాడుతూ టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా సరైన ధృవపత్రాలు లేకుండా కొంతమంది నడుపుతున్నారని, అలా నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. నెంబర్ ప్లేట్లు తీసేసి అనేక రకాల ఆగత్యాలకు దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క వాహనానికి కచ్చితంగా నెంబర్ ప్లేటు, ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి తమ వెంట ఉంచుకోవాలని దాంతో పాటు హెల్మెట్ పెట్టుకోవాలని గుర్తుచేశారు. ప్రతి ఒక్క వ్యక్తి ప్రతి వాహనానికి సరైన ధృవపత్రాలతో తప్పకుండా నెంబర్ ప్లేట్లు ఉంచుకోవాలని లేనిపక్షంలో కేసులు కట్టి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చాలామంది నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడుపుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ఎక్కువ గుర్తించి పట్టుకొని కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రతిఒక్కరూ వాహనం నడిపే ముందు తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్లపైన ప్రయాణాలు చేయాలని ప్రతిఒక్క వాహనదారునికి విజ్ఞప్తి చేస్తున్నానని వైరా ఎస్సై పి. రామారావు అన్నారు.

# వైరా గ్రేట్ విజన్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే సెలెబ్రేషన్స్




**వైరా, జులై 01, ప్రభాతవార్త:**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్‌డే సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, వైరా మురళీకృష్ణ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కాపా చంద్రకళ, లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్ రవిచంద్ర, డెంటల్ డాక్టర్ లగడపాయి శ్రీచరితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే పునర్జన్మను అందించేది డాక్టర్ హృదయాన్ని కత్తికి పెట్టి నయం చేయడానికి కత్తిరించిన సర్జన్‌కు డాక్టర్ మీరరు సమాజానికి ఇచ్చిన ఆనందం, ప్రేమతో మీరు ఆశీర్వదించబడతారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్‌రావు, విజన్ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిసి వుంద్రు వరలక్ష్మి, డిసి తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ రామకృష్ణ, లాలు పాల్గొన్నారు.

# యధావిధిగా కొనసాగుతున్న టిడిపి మండల గ్రామ కమిటీలు

**- మండల కమిటీ నాయకులు పోలూరి**



**కారేపల్లి జులై 1 ప్రభాతవార్త :**
సింగరేణి మండలం లో గతంలో ఏర్పాటు చేసిన మండల గ్రామ టిడిపి కమిటీలు యధావిధిగా కొనసాగుతున్నట్లు మండల కమిటీ నాయకులు పోలూరి రామారావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలూరి మాట్లాడుతూ మండల నూతనటిడిపి కొత్త కమిటీ అంటూ ఏమి ఏర్పాటు కాలేదని పాత కమిటీలే కొన సాగుతున్నాయన్నారు. జిల్లా బాధ్యులు ఎవరు లేకుండా ఎవరు పడితే వారు నూతన కమిటీలు వేసుకొని ప్రచారం చేసుకుంటే వాటిని నాయకులు గానీ కార్యకర్తలు గాని పట్టించుకోవద్దనిఅన్నారు. మండలంలో తన ఆధ్వర్యంలో పలు గ్రామపంచాయతీలలో తిరిగి 650 పైగా టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేసి జిల్లా కమిటీకి పంపించినట్లు సూచించారు. జిల్లా కమిటీలు జిల్లా పార్టీ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ కన్వీనర్లైన వాసిరెడ్డి రామనాథం, చలపతిరావు ఆధ్వర్యంలో త్వరలో కమిటీలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. అప్పటివరకు తన నాయకత్వంలోనే టీడీపీ కమిటీ కొనసాగుతుందని రామారావు తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పలు పంచాయతీల్లో టిడిపి అభ్యర్థులు రంగంలోకి ఉంటారని అన్నారు. అనేక గ్రామాల్లో టిడిపి బలోపేతం గానే ఉందని కార్యకర్తలు నిరుత్సాహబడవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు బోడ మంగీలాల్ భాస్కరరావు, ఆలేం వెంకటేశ్వర్లు, ఉన్నం నాగేశ్వరరావు, వేమూరి కోట చారి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజన విద్యార్థికి ట్రస్ట్ చైర్మన్ చేయూత



**కారేపల్లి జూన్ 1 ప్రభాతవార్త:**
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మూడు రామ్ చరణ్ అనే నిరుపేద గిరిజన విద్యార్థికి పర్సా ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఉన్నత చదువు కోసం ఆర్థికంగా చేయూతనిచ్చారు. ఉసిరికాయలపల్లి పంచాయితీ కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ట్రస్ట్ చైర్మన్ రామ్ చరణ్ కు 7500 రూపాయలు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ ఇటీవల ఐఐటి ఖరగ్పూర్ సీట్ సాధించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబ పరిస్థితిని మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ ట్రస్ట్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన చైర్మన్ ఆర్థికంగా ఆదుకోవటానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు రాదని నిరూపించిన రామ్ చరణ్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ తరఫున నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటామన్నారు. ప్రతి సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రస్టు ద్వారా స్కాలర్షిప్లు అందజేయడంతో పాటు వివిధ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలకు తమ వంతు సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేసిన ఆశాలు

**తల్లాడ, జులై 01, ప్రభాతవార్త**



ఈ నెల 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యులకు ఆశా వర్కర్లు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకురాలు తాళ్ళ రాణి, ఎం. అన్నమ్మ, పి.వేణి, జే. శాంతమ్మ, పి. సరిత, శాంత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ, జులై 01, ప్రభాతవార్త**



డాక్టర్ డేను పురస్కరించుకుని తల్లాడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మట్టా దయానంద్ దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. వైద్య వృత్తిలో ఉండి ప్రజాసేవకు అంకితమైన మీ సేవలు నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మర్సకట్ల బాబురావు, మొక్కా బసవయ్య, ఇనపనూరి సీతయ్య, దాసరి శ్రీనివాసరావు, రోజాను తదితరులు పాల్గొన్నారు.

# వాగును పరిశీలించిన అధికారులు

**తల్లాడ, జులై 01, ప్రభాతవార్త**
మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఉన్న వాగును తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఇసుక పంపిణీ చేయడం కోసం ఆ వాగును పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అశోకారాణి, గిర్దావర్ ఎం. భాస్కర్ తదితరులున్నారు.



# మీ ఇంటికి... మీ ఎమ్మెల్యే...

**- జోరువాల్లో ఇంటింటికి తిరిగి చెక్కులు ఇచ్చిన ఎమ్మెల్యే**

**- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూలై 1 ప్రభాతవార్త :*



ప్రజలు ఎన్నుకున్న పరిపాలన ప్రజలకే అందించాలని తపనతో జోరు వానను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందించి వినూత్న కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శ్రీకారం చుట్టారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వివిధ గ్రామాల్లో పలు రకాలు వ్యాధులు చోకి వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక ఎసులు బాటు కల్పించాలని ఉద్దేశంతో వారు కార్పొరేట్ హాస్పిటల్లో పెట్టిన ఖర్చులో కొంత భాగాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి కింద స్వయంగా సెక్రటేరియట్ లో




సీఎం రిలీఫ్ ఫండ్ విభాగానికి వెళ్లి దగ్గరుండి మంజూరు చేయించుకొని నేడు హైదరాబాదు నుంచి తెచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సత్తుపల్లి పట్టణంతోపాటు, మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద జోరు వాన కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి వారికి మంజూరైన మూడు లక్షల 59 వేల విలువైన చెక్కులను స్వయంగా అందించడం జరిగింది. జోరు వానలో రోడ్లు బురద మాయమైనప్పటికీ, తాను ఎంచుకున్న చెక్కులు అందించే పని ఆపకుండా తాను ఇబ్బంది పడ్డ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించి వారిని ఆప్యాయంగా పలకరించి వారి వ్యక్తిగత ఆరోగ్యం గురించి అడిగి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు వారికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఈ చెక్కులు ఇచ్చేటప్పటికీ లబ్ధిదారుల్లో పట్టరాని ఆనందం వెళ్ళు విరిసింది. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమలపాషా, మాజీ ఎంపీపీ చల్లారు వెంకటేశ్వరరావు, పార్టీ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# మహాత్మజ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త...

**- బీసీ ఉద్యోగులకు చిత్రపటాలు అందించిన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**

*సత్తుపల్లి జూలై 1 ప్రభాతవార్త :*



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని బీసీ ఉద్యోగస్తులకు వారి కార్యాలయలకు వెళ్లి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మంగళవారం బహుకరించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సంఘ సంస్కర్త, తత్వవేత్త, సామాజిక ఉద్యమకర్త,అని ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు పూలే స్త్రీ విద్య, అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థ కు వ్యతిరేక ఉద్యమాలకుఆయన కృషి ఎనలేనిది అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. స్త్రీ విద్య వల్ల ఆనాటి సమాజంలో అణగారిన వర్గాల విద్యకు ఎంతో దోహదపడ్డాయిని భారతదేశంలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలు స్థాపించటటమే కాకుండా సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం కోసం పోరాడారని గులాం గిరి అనే పుస్తకాన్ని రాసి ఆనాడు ఎంతోమందిని



చైతన్యపరిచి మొత్తం మీద జ్యోతిరావు పూలే సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన కృషి ఫలితంగానే నేటి సమాజంలో ఎన్నో సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి అని శ్రీనివాస్ ఆ మహనీయుడి సేవలను కొనియాడారు. బానిసత్వం, అంటరానితనం అనేక మూఢనమ్మకాలతో చీకట్లు అలుముకున్న జాతులలో వెలుగులు నింపిన మహాత్ముడు ఈ దేశంలో ఒక్కడే అని అతనే మహాత్మ జ్యోతిరావు పూలే కాబట్టి ఆ మహనీయుని జయంతి లోపు జిల్లా లో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూలే చిత్రపటాలు ఉండే విధంగా నేటి నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో అందించడం జరుగుతుందిఅని శ్రీనివాస్ తెలిపారు. జ్యోతిరావు పూలే చిత్రపటాలను కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, కిష్టారం ఓసి ప్రాజెక్టు అధికారి ఎంఈ నరసింహారావు, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, బ్రేక్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఏ ఈ నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ డిఈఈ వెంకటేశ్వరావు, ఏ ఈ పూర్ణ, తదితర శాఖల అధికారులకు స్వయంగా నారాయణ వరపు శ్రీనివాస్ వెళ్లి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలను అందించి వారిని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను, రసూల్, డివిస్వి చారి, సాయి శ్రీను, వెంకటాచారి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్‌ని సన్మానించిన ఏఐటీయూసీ నేతలు

*సత్తుపల్లి ప్రభాతవార్త, జూలై 1:*

డాక్టర్స్ డే సందర్భంగా సత్తుపల్లి మండలం బి గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డా. అవినాష్ నీ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హాస్పటల్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ సిపిఐ పార్టీ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమల్ల యోబు. బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కంచి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్యులకు ఆసుపత్రి కార్మికుల ఘన సన్మానం

*కల్లూరు, జులై 01, ప్రభాతవార్త*

వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏఐటియూసి ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికులు మంగళవారం వైద్యులు నవ్యకాంత్, మౌనికలను శాలువాలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి మండల నాయకులు దామాల దయాకర్‌రావు, ఏఐటియూసి నాయకులు వంశీ, నాగమణి, నిర్మల, లక్ష్మీ ప్రసన్న, ప్రమోద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# దశదిన కర్మలో పాల్గొన్న దేవరపల్లి పట్టాభిరామ్

*కల్లూరు, జులై 01, ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన వైఫై అధినేత సుడిగాలి సతీష్ తండ్రి సుడిగాలి శ్రీనివాసరావు దశదిన కర్మలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవపల్లి పట్టాభిరామ్ పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు సీహెచ్. కిరణ్‌కుమార్, కళ్యాణ్ కిషోర్, మోర్తాల పిచ్చిరెడ్డి, నల్లజాల హరీష్, ఇర్ఫాన్ లాలు, నాయకులు, పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎస్సై హరిత

*కల్లూరు, జులై 01, ప్రభాతవార్త:*



స్ఫూర్తి ఫౌండేషన్ మొదలుపెట్టిన ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం లో భాగంగా బుధవారం స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్‌లో వంద నోట్ బుక్స్, వంద పెన్సిళ్ళు, రబ్బర్లు, షార్పర్స్, బలపాల, బాక్స్‌లు నిరుపేద విద్యార్థులకు స్థానిక ఎస్సై హరిత ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు సతీమణి, సీతారత్నకుమారి, వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, గంపల శ్రీనివాసరావు తదితరులు ఎస్సై హరితను మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిత దాతృత్వానికి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షంతో రాకపోకలు బంద్

*కల్లూరు, జులై 01, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గాను రాకపోకలు స్థంభించిపోయాయి. మండల పరిధిలోని కల్లూరు, పుల్లయ్య బంజర మధ్య బ్రిడ్జి నిర్మాణం వద్ద తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో తూర్పు, పడమర లోకవరం, పుల్లయ్య బంజర, కల్లూరుకు రాకపోకలు స్థంభించిపోయాయి. పెద్ద కోరుకొండి, వెన్నవల్లి మధ్య గుట్ట వద్ద అధిక వర్షానికి వరద ఎక్కువగా రావడం వలన రోడ్డుపై ప్రవహిస్తూ ఉండటంతో రాకపోకలు స్థంభించిపోయాయి. ఆర్డిఓ రాజేంద్ర ఆదేశాలతో తహశీల్దార్ నీటిపారుదల శాఖ మున్సిపాలిటి ఈవో అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎస్సైలు కాంట్రాక్టర్ మహేందర్‌రెడ్డితో సంప్రదించి అధికారులు రోడ్డుపై లారీలతో మరంబోకు ఇచ్చి బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగించారు.



## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు

**- ఎంపీడీవో, ఎంఈఓ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలు రాజకీయ పార్టీల నాయకులు వెల్లడి**

**నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అటువంటి ఉపాధ్యాయ వృత్తికే సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు ఎంతో వన్నె తెచ్చారని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, ఎంఈఓ బి. చలపతిరావు వెల్లడించారు. నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు పదవీ విరమణ సభ సదరు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సోమవారం ఆపాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, ఎంఈఓ బి. చలపతిరావు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి ఇదే పాఠశాలలో హెడ్మాస్టర్ గా హరి శ్రీనివాసరావు పదవి విరమణ చేయడం గొప్ప విషయం అని వారు



అన్నారు. తాను చదువుకున్న ప్రాథమిక పాఠశాల లోని అన్ని విభాగాలను కంప్యూటరైజేషన్ చేయించిన మంచి హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు అని వారు చెప్పారు. నేలకొండపల్లి మండలం లోనే సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు అని వారు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచులు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, పెండ్యాల గోపాల కృష్ణమూర్తి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఫణికుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలి

**- నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడి**

**నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. మంగళవారం ఆరెగూడెం గ్రామం నందు ఆగ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు రిహబిలేషన్ ఆఫ్ గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం, రసాయన విగ్రహాలు వద్దు, మట్టి విగ్రహాలు ముద్దు అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవికుమార్, గౌతమ్ బుద్ధ చక్రవర్తి సొసైటీ వ్యవస్థాపకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, స్థానిక రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి, అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి, ఖమ్మం కబడ్డీ కోచ్ మహేశ్వర నాగేశ్వరరావు, చిలకల వెంకయ్య, చంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై అవగాహన అవసరం

**- క్షేత్ర ప్రదర్శనతో రైతులకు సూచనలు చేసిన ఏవో**

**- నారు కట్టలు ద్రావణంలో ముంచే పద్ధతి తెలుసుకోవాలి**

**- మూడు పద్ధతులలో బ్యాక్టీరియాను కరిగించవచ్చు**

**- 20 నిమిషాలు ద్రావణంలో ముంచి, నాటుకోవాలి**

**కూసుమంచి, జూలై 1 (ప్రభాతవార్త) :**



భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై పీఎస్బీ ద్రావణంలో నారుకట్టలు ముంచేపద్ధతిపై రైతులు అవగాహనతో ఉండాలని మండల ఏవో రామడుగు వాణి అన్నారు. మంగళవారం కూసుమంచి మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో బ్యాక్టీరియాపై నారు కట్టలు పీఎస్బీ



ద్రావణంలో ముంచే పద్ధతి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పీఎస్బీ ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా, ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పీఎస్బీ ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలని సూచించారు. ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పీఎస్బీ ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీఎస్బీ పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. అనంతరం నానో యూరియా ఉపయోగాలు, వాడే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రవీందర్, ప్రియాంక, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి పొంగులేటి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**కూసుమంచి, జూలై1 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలోని తుర్కగూడెం నుంచి కిష్టాపురం వెళ్లే బీటీ రహదారికి నిధులు కేటాయించి, రోడ్డు నిర్మించిన ప్రజా ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీకి మండల బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1కోటి 8లక్షలు మంజూరుచేయించి మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఈ రహదారి గ్రామప్రజల చిరకాల వాంఛ అన్నారు. ఈ రోడ్డు ప్రస్తుత వర్షాకాలంలో రైతులకు, గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల తరపున ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇంకా కొన్ని పెండింగ్ పనులు ఉన్నాయని, వాటిని కూడా పూర్తిచేయాలని ఈ సందర్భంగా ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రోశయ్య, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు..

**- అంకిత భావంతో పనిచేయాలి**

**- చేసిన సేవలే శేషజీవితానికి స్ఫూర్తి**

**- ఎన్నిరోజులు ఉద్యోగం చేశామన్నది కాదు..**

**- ఎంత నిబద్ధతతో చేశామన్నదే ముఖ్యం**

**- పశుసంవర్ధకశాఖ సిబ్బంది ఎండీ నిజాంబీ**

**- పదవీ విరమణ కార్యక్రమంలో వైద్యాధికారి నీలకాంత్**

**కూసుమంచి, జూలై 1 (ప్రభాతవార్త) :**

ప్రతి ఉద్యోగికి విరమణ అనేది సహజమైన కార్యక్రమం అని, మనం ఎంత కాలం ఉద్యోగం చేశామన్నది ముఖ్యం కాదని, ఎంత మంచిగా సమాజానికి సేవలు అందించామనేది చిరస్థాయిగా నిలిచిపోతుందని కూసుమంచి మండలకేంద్ర ప్రధానపశువైద్యాధికారి నీలకాంత్ అన్నారు. మంగళవారం పాలేరు సబ్ సెంటర్ నందు ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన ఎండీ నిజాంబీ సేవలను గుర్తు చేసుకుంటు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలకాంత్ మాట్లాడుతూ మూగజీవాల సేవలో తమతో పాటు నిజాంబీ ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొందని, తన విధినిర్వహణలో ప్రత్యేకత సంపాదించుకుందని కొనియాడారు. నిజాంబీ



తన సర్వీస్ మొత్తం 32సంవత్సరాలు ప్రజాజీవితంతో కలిసిమెలిసి తాను పనిచేసిన ప్రతిచోట ప్రజల మన్ననలు పొందిందని గుర్తుచేశారు. నిజాంబీ విశ్రాంత జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పాలేరు సబ్ సెంటర్ బాధ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ నిజాంబీ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలో ఎంతో ఓపికగా, నిజాయితీగా పనిచేసిందని అన్నారు. ఇన్నిరోజులు విధినిర్వహణలో చేదోడువాదోడుగా ఉన్న నిజాంబీ విరమణ కొంత బాధ కలిగించినా, ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, కాకపోతే నిజాంబీ కొంత తొందరగా విశ్రాంతి తీసుకుంటుందని అన్నారు. కూసుమంచి మండల డాక్టర్ నీలకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల డాక్టర్ అశోక్, టీఎస్జీపీఏ జిల్లా అధ్యక్షులు డీవీ సత్యనారాయణ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యండీ.ఇమాన్ ఖాన్, పాలేరు సబ్ సెంటర్ ఎల్ఎస్ఏ పీ.శ్రీనివాసరావు, ఈశ్వరమాధారం సబ్ సెంటర్ సిబ్బంది పాషా, జక్కేపల్లి సెంటర్ నుంచి స్వరూప, కూసుమంచి నుంచి నరేందర్, గట్టుసింగారం నుంచి స్వరూప, మాధవ్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# జూలై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 05 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో



కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆపరేషన్ ముస్కాన్ II పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

**- బాల కార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూలై 1 - ప్రభాతవార్త:**

బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాద్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆపరేషన్ ముస్కాన్11 అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్11 లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు. గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్‌లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని



తెలిపారు. ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్11 కు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్11 బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక పీఆర్ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో పలు హాట్ స్పాట్స్‌ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్బంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు. గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు. బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా, ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిపీఓ హరి కుమారి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి, విజయ కుమారి, ఏసోబు, సూర్యం మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిరప, కూరగాయల నారు పెంచే నర్సరీదారుల అవగాహన సదస్సు

**- జిల్లా అధనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:**



మిరప, కూరగాయల నారు పెంచే నర్సరీ యాజమానులకు అవగాహన సదస్సు అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఉద్యాన అధికారి జంగా కిషోర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నర్సరీలు అన్ని కొత్త నర్సరీ నియంత్రణ నియమావళి 2017 ప్రకారం నాణ్యమైన, ప్రాచుర్యంలో ఉన్న, పేరెన్నిక గల అధిక దిగుబడినిచ్చే రకాలను నర్సరీలలో షేడ్ నెట్ క్రింద పెంచి ఎలాంటి నాసి రకము మొక్కలు లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. మన జిల్లాలో 17,589 ల ఎకరాలలో మిరప సాగుచేయబడుతుందని, సుమారుగా 2000 కే.జిల మిరప విత్తనం నుండి 20 కోట్ల మిరప నారు ఉత్పత్తి జరుగుతుందన్నారు. మన జిల్లా నర్సరీలలో 29,04,00,000 నారు ఉత్పత్తి జరుగుతుంది. నర్సరీ యజమానులు పాటించవలసిన నియమ నిబంధనలు రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారు ను పెంచాలన్నారు. ఆరుబయట (ఓపెన్ ఫీల్డ్స్‌లో) నారును పెంచవద్దని, నర్సరీ లైసెన్స్ లేకుండా మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దన్నారు. నర్సరీ రిజిస్ట్రేషన్కు సంబందించి 5 రకాలైన రిజిస్టర్స్ ని విధిగా వ్రాయవలెనని, నారునకు సంబందించిన లాట్ నెంబర్, బ్యాచ్ నెంబర్, విత్తన దృవీకరణ సర్టిఫికేట్ కాపీలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నర్సరీలో పెంచిన రకముల కంపనీ పేర్ల వివరాలను ఎత్తుమడులలో ప్రదర్శించవలెనని, రైతులకు తప్పనిసరిగా నారు నకు సంబందించిన లాట్ నెంబర్, బ్యాచ్ నెంబర్, తేదీతో కూడిన బిల్లు అందించవలెనన్నారు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై, నకిలీ విత్తనాలు, నారు పోసిన వారి పై పీడీ యాక్టు పెట్టి జైలుకు పంపబడును, రూ.50,000 జరిమానా కూడా విధించబడునుఈ అవగాహన సదస్సులో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిశోర్, ఉద్యాన అధికారులు జి.దేవ ప్రసాద్, కె.మీనాక్షి, యం. స్రవంతి, కుమారి. బి. స్రవంతి, సి.హెచ్ సాయికృష్ణా, జిల్లాలోని వివిద నర్సరీల యజమానులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364